## కావలెను

పలనాడు జ్యోతి తెలుగు పత్రికలో పనిచేయుటకు జిల్లా ఇన్‌చార్జ్‌లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను

ఎడిటర్, రామిశెట్టి శ్రీనివాసరావు
సెల్ : 8555001028
పలనాడుజ్యోతి ఏపి స్టేట్ కో-ఆర్డినేటర్
ఎం. భవాని ప్రసాద్
సెల్ : 7730833886



ఎడిటర్ : రామిశెట్టి శ్రీనివాసరావు RNI. No. APTEL/2023/86199

# పలనాడు జ్యోతి

అక్షరమే ఆయుధంగా...

తెలుగు దినపత్రిక



## కావలెను

పలనాడు జ్యోతి తెలుగు పత్రికలో పనిచేయుటకు నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను

ఎడిటర్, రామిశెట్టి శ్రీనివాసరావు
సెల్ : 8555001028
పలనాడుజ్యోతి ఏపి స్టేట్ కో-ఆర్డినేటర్
ఎం. భవాని ప్రసాద్
సెల్ : 7730833886



సంపుటి : 02 సంచిక :122 ఎడిటర్ : రామిశెట్టి శ్రీనివాసరావు, మంగళవారం.25.03.2025 పేజీలు :8, వెల : రూ.4


## పాఠశాలల్లో వాటర్ బెల్ తప్పని సరి చంద్రబాబు



అమరావతి, పలనాడు జ్యోతి : రాష్ట్రంలో ఎండ తీవ్రతపై ఎప్పటికప్పుడు ప్రజలను అలర్ట్ చేయాలని అధికారులకు సూచించారు ముఖ్యమంత్రి చంద్రబాబు. వేసవి ప్రణాళికపై డిజాస్టర్ మేనేజ్‌మెంట్, పంచాయతీ రాజ్, మున్సిపల్, ఆరోగ్య శాఖలపై నేడు ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.. రాష్ట్రంలో ఎక్కడా తాగునీటి ఎద్దడి కనిపించకూడదని స్పష్టం చేశారు.. ఎండ వేడిమి, హీట్ వేవ్స్ సమాచారాన్ని మొబైల్ అలెర్ట్స్ ద్వారా ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేయాలన్నారు సీఎం చంద్రబాబు. ముందస్తు జాగ్రత్తలతో వడదెబ్బ మరణాలు నివారించాలని సూచించారు.. తీవ్ర వడగాలులు వీచే ప్రాంతాల్లో మజ్జిగ కేంద్రాలు, చలివేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. పశువుల కోసం గ్రామాల్లో రూ.35 కోట్లతో 12,138 నీటితొట్ల నిర్మాణం జరగాలని ఆదేశించారు.. ఇక, ఎండల తీవ్రత దృష్ట్యా.. పాఠశాలల్లో వాటర్ బెల్ విధానం అమలు చేయాలని స్పష్టం చేశారు.. ఎండ వేడిమికి విద్యార్థుల్లో డీహైడ్రేషన్ ముప్పును నివారించేందుకు వీలుగా స్కూళ్లలో వాటర్ బెల్ మోగించాలని తెలిపారు.. ఇక, తాగునీరు అందుబాటులో ఉంచాలన్నారు. మరోవైపు, వేసవిలో తరచూ అడవుల్లో మంటలు వ్యాపించిన సందర్భాలు ఉన్న నేపథ్యంలో.. అడవుల్లో అగ్నిప్రమాదాలుపై అప్రమత్తంగా ఉండాలన్నారు.. డ్రోన్లతో పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు సీఎం.

## పార్లమెంట్‌లో కాఫీ స్టాళ్ల ఏర్పాటు మన గిరిజన రైతులకు గర్వకారణం: సీఎం చంద్రబాబు



అమరావతి, పలనాడు జ్యోతి : పార్లమెంటు ప్రాంగణంలో అరకు కాఫీ స్టాళ్ల ఏర్పాటుపై సీఎం చంద్రబాబు? హర్షం వ్యక్తం చేశారు. మన్‌కీ బాత్‌లో అరకు కాఫీని ప్రోత్సహించినందుకు ప్రధాని మోదీకి, పార్లమెంట్?లో స్టాల్‌ను ఏర్పాటు చేయడానికి అనుమతిచ్చిన లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు సీఎం చంద్రబాబు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ మైలురాయిని నిజం చేసిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

ఇది మనందరికీ, ముఖ్యంగా మన గిరిజన రైతులకు గర్వకారణమని సీఎం వ్యాఖ్యానించారు. వారి అంకితభావం, కృషి అరకు కాఫీని జాతీయ స్థాయిలో అత్యున్నత స్థాయికి తీసుకువచ్చాయని పేర్కొన్నారు. ప్రతి కప్పును ఆస్వాదిస్తున్నప్పుడు, వారి స్ఫూర్తిదాయకమైన ప్రయాణాన్ని కూడా గుర్తుంచుకుందామని సీఎం పిలుపునిచ్చారు. పార్లమెంట్?లో మన అరకు కాఫీ స్టాళ్లను ప్రారంభించడానికి ప్రోత్సహించిన సీఎం చంద్రబాబుకు విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు కృతజ్ఞతలు చెప్పారు. లోక్?సభ, రాజ్యసభలలో 2 కాఫీ స్టాల్స్ కేంద్రమంత్రులు ప్రారంభించారు.

చాలా ఆనందంగా ఉంది: అరకు కాఫీ పార్లమెంటులో తన స్థానాన్ని సంపాదించుకోవడం చూసి చాలా ఆనందంగా ఉందని మంత్రి నారా లోకేశ్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ నుంచి వచ్చిన ఈ ఆర్గానిక్ కాఫీ లక్షన్నర మంది గిరిజన రైతుల అంకితభావాన్ని వారి గొప్ప వారసత్వానికి నిదర్శనమని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా అరకు కాఫీని ప్రోత్సహించడంలో, జీఐ ట్యాగ్‌ను పొందడం, గిరిజన రైతులకు మద్దతు ఇవ్వడం, ప్రపంచ వేదికలపై ప్రదర్శించడంలో కీలకంగా ఉన్న దార్శనిక నాయకుడు సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు చెప్పారు. పార్లమెంట్లో అరకు కాఫీ స్టాల్కు కృషి చేసిన స్పీకర్ ఓం బిర్లా, ఇతర కేంద్రమంత్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వీరి మద్దతు గిరిజన సమాజాలను ఉద్ధరించి భారతదేశ సేంద్రీయ వారసత్వాన్ని ప్రపంచవ్యాప్తంగా తీసుకువెళుతుందని పేర్కొన్నారు.

మంత్రి సంధ్యారాణి హర్షం: పార్లమెంటులో అరకు కాఫీ స్టాళ్ల ఏర్పాటుపై మంత్రి సంధ్యారాణి హర్షం వ్యక్తం చేశారు. స్టాళ్ల ఏర్పాటును ప్రోత్సహించిన సీఎం చంద్రబాబుకు అలానే లోక్‌సభ, రాజ్యసభలో కాఫీ స్టాళ్లను ప్రారంభించిన కేంద్రమంత్రులు రామ్మోహన్, పీయూష్, ఓరమ్, రిజుజుకు మంత్రి సంధ్యారాణి కృతజ్ఞతలు తెలిపారు.

## ఇతర భాషలపై ఆంక్షలా? వ్యతిరేకమన్న పవన్ కళ్యాణ్

**హిందీని రుద్దకూడదు**
**అందుకు నేనూ వ్యతిరేకమే**
**ఉపాధి కోణంలో త్రిభాషను చూడాలి**
**మాతృభాషపై మమకారం తప్పదు**
**ఇతర భాషలపై ఒత్తిడి తగదు**
**డీలిమిటేషన్ రాద్ధాంతం వద్దు**
**పార్లమెంటులో ప్రశ్నిస్తే మంచిది**
**ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్**



అమరావతి, పలనాడు జ్యోతి : ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో త్రిభాషా విధానం ఉందని ఏపీ డిప్యూటీ సీఎం జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అన్నారు. త్రిభాషా విధానం పేరుతో హిందీని మాత్రమే నేర్చుకోవాలని, ఏ భాషనైనా బలవంతంగా రుద్దడాన్ని తాను వ్యతిరేకిస్తానని చెప్పారు. ఏపీ, కర్ణాటకలో త్రిభాషా విధానం అదనపు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తోందనే కోణంలో చూడాలన్నారు. తమిళనాడుకు చెందిన ఓ టీవీ ఛానల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో త్రిభాషా విధానం, డీలిమిటేషన్‌పై పవన్ కళ్యాణ్ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఇటీవల పిఠాపురంలోని చిత్రాడలో నిర్వహించిన జనసేన ఆవిర్భావ దినోత్సవంలో ప్రముఖ తమిళ కవితతో పవన్ కళ్యాణ్ వినిపించిన విషయం విధితమే. తమిళంతో తనకున్న అనుబంధంపై ప్రశ్నకు బదిలిస్తూ.. టీనేజీలో ఉన్నప్పుడు తనకు జీవితంపై భయం కలిగిందని అప్పుడు అచ్చమెలై అచ్చమిళ్ళై (భయం లేదు.. భయం లేదు) అనే భారతీయార్ కవిత చదవగా తనకు ధైర్యం వచ్చిందన్నారు.

మాతృభాషపై మమకారం అనివార్యం

ప్రతి భాషకు గౌరవం దక్కాలి. భాషను, సంస్కృతలను ప్రారంభించడం తన మార్గదర్శకాల్లో ఒకటని పవన్ కళ్యాణ్ చెప్పారు. ఆంధ్రప్రదేశ్లో 400 ఉర్దూ, 107 ఒరియా, 57 కన్నడ, 30 తమిళ, ఐదు సంస్కృతం, 37 వేల పైగా తెలుగు మీడియం స్కూల్స్ ఉన్నాయని పవన్ కళ్యాణ్ తెలిపారు. ఎవరి మాతృభాషపై వారికి ప్రేమ ఉండడం సహజం. ఏ రాష్ట్రం పైన వేరే వారి భాషను బవంతంగా రుద్దకూడదు. అలా జరిగితే నేను కచ్చితంగా వ్యతిరేకిస్తాను. హిందీ నేర్చుకోవాలని, తమిళం నేర్చుకోవాలని తనపై ఎవరూ ఒత్తిడి చేయలేదని జనసేనాని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.


హిందీ తప్పని సరి కాదు

భాషా విధానాల్లో హిందీ నేర్చుకోవడం కంపల్సరీ కాదని, నచ్చిన భాషలు నేర్చుకోవచ్చు అన్నారు. నేను త్రిభాషా విధానంలోనే ఎదిగాను అని పవన్ కళ్యాణ్ అన్నారు. తనకు తెలుగుతో పాటు హిందీ, ఇంగ్లీష్ భాషలు తెలుసు అన్నారు. తాను హిందీ భాష నేర్చుకున్నాక తెలుగుకు మరింత దగ్గర అయ్యానని తెలిపారు. బ్రిటిష్ పాలకులు తీసుకొచ్చిన ఇంగ్లీష్ భాషను నేర్చుకోవడానికి లేని భయం దేశంలోని హిందీ భాష నేర్చుకునేందుకు ఎందుకు అని ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్, తమిళనాడులోని నేతలు పలువురు హిందీ భాషలో ప్రసంగాలు చేస్తుంటారు. కానీ హిందీని వ్యతిరేకిస్తుంటారు. త్రిభాషా విధానం అంటే వాళ్ళు భాషలు నేర్చుకునేందుకు అవకాశమే కానీ, ఏ భాషను బలవంతంగా రుద్దడం కాదు, అని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు.

పార్లమెంటులోనే ప్రశ్నించాలి

డీలిమిటేషన్ తో దక్షిణాది రాష్ట్రాలకు ముప్పు అంటూ చెన్నైలో ఇటీవల జరిగిన సదస్సుపై పవన్ కళ్యాణ్ స్పందించారు. ఈ సమస్యపై మొదటగా పార్లమెంట్లో గళం విప్పాలి. ఆ తర్వాతే పోరాటం చేయాలని సూచించారు. ఇలా రోడ్లమీదకు వస్తే ఏ ప్రయోజనం ఉండదన్నారు. లోక్‌సభలో ఆయా రాష్ట్రాలకు ప్రాతినిధ్యం తగ్గడాన్ని అంగీకరించకూడదు అన్నారు. నియోజకవర్గాల పునర్ విభజనతో ఏ రాష్ట్రానికి ప్రాతినిధ్యం తగ్గదని తాను నమ్ముతానని తెలిపారు. రాజకీయాల్లో ఏదైనా జరిగే అవకాశం ఉంటుందని, తమిళనాడులో బిజెపి పుంజుకుంటుందా అనే ప్రశ్నకు అలా బదులిచ్చారు.

## ఎంపీలూ జీతాలు పెంచేసుకున్నారు



న్యూఢిల్లీ, పలనాడు జ్యోతి : దేశవ్యాప్యంగా ఎంపికైన ఎంపీల జీతాలు పెంచుతూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. ఇప్పటి వరకు ఇచ్చే లక్ష రూపాయల జీతాన్ని లక్షన్నరకు పెంచింది. జీతంతోపాటు మిగతా పెసిలిటీస్ కూడా పెంచుతున్నట్టు కేంద్రం పేర్కొంది. మాజీ ఎంపీలకు ఇచ్చే పింఛన్‌కూ పెంచుతున్నట్టు కేంద్రం వెల్లడించింది. 2023 ఏప్రిల్ నుంచి కొత్త శాలరీలు అమలులోకి వస్తాయని కేంద్రం పేర్కొంది. దీని ప్రకారం ప్రతి ఎంపీకి రెండు ఏళ్ల బకాయిలు కూడా రానున్నాయి. ప్రస్తుతం ఒక్కో ఎంపీ లక్ష రూపాయలు జీతం తీసుకుంటున్నారు. ఆ జీతాన్ని లక్ష 24 రూపాయలకు పెంచారు. మాజీ ఎంపీలకు ఇచ్చే పాతికవేల రూపాయల పింఛన్‌ను 31 వేలకు పెంచారు. రెండేళ్ల బకాయిలను కూడా కేంద్రం ఎంపీలకు చెల్లించనుంది. దీనికి సంబంధించిన గెజిట్ నోటిఫికేషన్ సోమవారం విడుదలైంది. ఈ నోటిఫికేషన్ ప్రకారం 2023 ఏప్రిల్ 1 నుంచి కొత్త శాలరీలు అమలు అవుతాయి. అంటే రెండేళ్ల బకాయిలను కూడా కేంద్రం ఎంపీలకు చెల్లించనుంది. శాలరీలతోపాటు సభకు హాజరైతే ఇచ్చే డైలీ అలవెన్స్ కూడా పెంచింది. ఇప్పటి వరకు ఒక ఎంపీ సభకు హాజరైతే రోజుకు 2000 రూపాయలు ఇచ్చే వాళ్లు ఇకపై దాన్ని 2500కు పెంచారు. ఐదేళ్లకుపైగా సేవలు అందించిన ఎంపీలకు అదనంగా మరో 2000 రూపాయలు ఇచ్చే వాళ్లు. దాన్ని 2500కు పెంచారు. ఎంపీల శాలరీలు, ఇతర అలవెన్స్‌లు 2018లో ఒకసారి పెంచారు. మళ్లీ ఇప్పుడు పెంచారు. మొత్తం ఇప్పుడు 543 లోక్‌సభ, 245 రాజ్యసభ ఎంపీలకు వర్తించనుంది. వీళ్లతో పాటు గతంలో ఎంపీలుగా పని చేసిన మాజీలకు కూడా ఈ పెంపు మేరకు చెల్లింపులు చేస్తారు. పదవిలో ఉన్న ప్రతి ఎంపీకి ఈ శాలరీతోపాటు అదనంగా మరికొన్ని నిధులు కేంద్రం ఇస్తుంది. వారు ఎన్నికైన పార్లమెంట్ నియోజకవర్గ పరిధి ఖర్చుల కోసం నెలకు 70వేల రూపాయల అలవెన్స్‌ను కేంద్రం ఇస్తుంది. వీటితోపాటు స్టాఫ్, స్టేషనరీ, టెలిఫోన్ సహా ఇతర ఖర్చుల కోసం మరో 60వేల రూపాయలు కూడా మంజూరు చేస్తోంది. ప్రధానమంత్రికి, కేబినెట్ మంత్రులైన వాళ్లకు మరిన్ని వెసులుబాట్లు కలిగించింది . నిధులే కాకుండా ఎంపీతోపాటు భార్య లేదా భర్త ఏడాదిలో 34 సార్లు ఉచిత విమాన ప్రయాణం చేయవచ్చు. ఫస్ట్‌క్లాస్ ఏసీ కోచ్‌లో రైలు ప్రయాణం ఉచితం కూడా చేయవచ్చు. రోడ్డు రవాణాలో వెళ్తే కిలోమీటర్‌కు రూ.16 చొప్పున బిల్లు ఇస్తారు. ప్రైమ్ లోకేష్‌లో ఉండాలంటే అందుకు రెంట్ కూడా కేంద్రమే చెల్లిస్తుంది. ఒకవేళ సొంత ఇల్లు ఉండి కేంద్రం నుంచి అద్దె తీసుకోకపోతే బిల్లులు పెట్టుకొని కేంద్రం నుంచి 2 లక్షల రూపాయల వరకు వసూలు చేసుకోవచ్చు. 50 వేల యూనిట్ల విద్యుత్ ఫ్రీ,4వేలకిలోలీటర్ల తాగునీరు కూడా ఉచితంగా కేంద్రం అందిస్తుంది. పాథాలాజికల్ లాబొరేటరీ సౌకర్యం, ఈసీజీ, దంత,కంటి, చర్మ ఆరోగ్య సేవలు ఫ్రీగా పొందవచ్చు. మూడు టెలిఫోన్ కనెక్షన్‌లు ఉచితంగా వాడుకోవచ్చు. ఏడాదికి 50 వేల ఉచిత కాల్స్, స్మార్ట్ ఫోన్ ద్వారా 1.50 లక్షల కాల్స్ మాట్లాడుకునే వీలు కల్పిస్తుంది కేంద్రం. ప్రధానమంత్రికి, కేబినెట్ మంత్రులైన వాళ్లకు మరిన్ని వెసులుబాట్లు ఉంటాయి. ప్రధానమంత్రిగా ఎన్నికైన వ్యక్తికి ఎంపీ కోటాలో వచ్చే నిధులు, ఇతర సౌకర్యాలతోపాటు అదనంగా నెలకు 3వేల అదనపు అలవెన్స్ వస్తుంది. కేంద్రమంత్రులకు నెలకు రెండు వేలు, సహాయ మంత్రులకు వెయ్యి రూపాయలు ఇస్తారు. ఇలా ఎంపీల జీతాలను ప్రతి ఐదేళ్లకు పెంచాలని 2023 ఏప్రిల్ 1ని నిర్ణయించారు.ఆ నిర్ణయంమేరకు పెంచినట్టు ఇప్పుడు గెజిట్‌నోటిఫికేషన్ రిలీజ్ చేశారు.

## ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలను విడుదల చేసిన ప్రభుత్వం



అమరావతి, పలనాడు జ్యోతి : ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలను విడుదల చేసిన ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త! ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఉద్యోగులకు శుభవార్త అందించింది. ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలను విడుదల చేస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. జీఎల్ఐ (గ్రూప్ లైఫ్ ఇన్సూరెన్స్) మరియు జీపీఎఫ్ (జెనరల్ ప్రావిడెంట్ ఫండ్) కు సంబంధించిన రూ.6,200 కోట్లను విడుదల చేసింది. ఈ నిధులు నేరుగా ఉద్యోగుల బ్యాంక్ ఖాతాల్లో జమ అవుతున్నాయి.ప్రభుత్వ నిర్ణయంతో రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మంది ఉద్యోగులకు ఊరట లభించింది. ప్రభుత్వ ఖజానా నుంచి విడుదలైన ఈ నిధులు రేపటికి లేదా ఎల్లుండి సాయంత్రానికి పూర్తి స్థాయిలో ఉద్యోగుల ఖాతాల్లో చేరతాయి. గత కొంతకాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ బకాయిల విడుదలకు ఉద్యోగ సంఘాలు, ఎన్జీవో అసోసియేషన్‌లు నిరంతరం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చాయి. చివరకు వారి కృషికి ఫలితం దక్కింది. ఉద్యోగులకు బకాయిల చెల్లింపుపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఇటీవలే గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఆ తర్వాత ఆర్థిక శాఖ అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేశారు. ఈ క్రమంలో, జీఎల్ఐ, జీపీఎఫ్ బకాయిల చెల్లింపుతో ఉద్యోగుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఉద్యోగ సంఘాలు ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాయి. ముఖ్యంగా, ఎన్జీవో అసోసియేషన్ నేతలు ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంపై హర్షం వ్యక్తం చేశారు. సాధారణ ఉద్యోగుల కాదు, పింఛన్‌దారుల కోసం కూడా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. పెండింగ్‌లో ఉన్న పెన్షన్ బకాయిలను త్వరలోనే విడుదల చేస్తామని అధికార వర్గాలు తెలిపాయి. దీని ద్వారా ప్రభుత్వ ఉద్యోగులే కాకుండా రిటైర్డ్ ఉద్యోగులు కూడా లాభం పొందనున్నారు. ఇదిలా ఉండగా, ఉద్యోగుల ఇతర బకాయిలు, పెండింగ్ డీఏ (డియర్‌నెస్ అలవెన్స్) చెల్లింపుల గురించి కూడా సమీక్ష నిర్వహించాలని ప్రభుత్వానికి ఉద్యోగ సంఘాలు విజ్ఞప్తి చేశాయి. ఉద్యోగుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని కూటమి ప్రభుత్వం అనేక కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. ముఖ్యంగా, నూతన పీఆర్సీ (పే రివిజన్ కమిషన్) అమలు, వేతన పెంపు, ఇతర అలవెన్సుల విస్తరణ వంటి అంశాలపై ప్రభుత్వం త్వరలో స్పష్టతనిచ్చే అవకాశముంది. ఉద్యోగుల హక్కులను పరిరక్షించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వం మరిన్ని చర్యలు తీసుకోనుంది. కొత్తగా ఉద్యోగ నియామకాలు, పదోన్నతులు, వేతన పెంపు, ఇతర సౌకర్యాల గురించి త్వరలోనే అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది. రాష్ట్రంలోని ఉద్యోగులు ఇప్పుడు ప్రభుత్వ తీరుపై విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. ఈ బకాయిల విడుదల ఉద్యోగుల నైతిక స్థాయిని పెంచి, ప్రభుత్వంపై వారి విశ్వాసాన్ని మరింత బలపరిచేలా చేస్తుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## పీ4 పై సమీక్ష.. సంపన్నులు -పేదలను ఒకేచోటుకు చేర్చడమే లక్ష్యం



అమరావతి, పలనాడు జ్యోతి : పబ్లిక్-ప్రైవేట్-పీపుల్ పార్టనర్‌షిప్ పీ4 పై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పీ4 విధానానికి తుదిరూపు ఇచ్చారు. ఉగాది సందర్భంగా అమరావతిలో పీ4 ప్రారంభం అవుతుందని సీఎం వెల్లడించారు. సాయం అందించే చేతులకు వేదిక పీ4 అన్నారు. సంపన్నులు - పేదలను ఒకేచోటుకు చేర్చడమే దీని లక్ష్యమని తెలిపారు. ఎన్నారైలతో సహా స్వచ్ఛందంగా ఎవరైనా ముందుకురావొచ్చని కోరారు. పేదలకు అండగా నిలిచేవారు 'మార్గదర్శి' లబ్ధి పొందేది 'బంగారు కుటుంబం అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. మొదటి దశలో 20 లక్షల కుటుంబాలకు ప్రయోజనం చేకూరనున్నదని తెలిపారు. 2029 కల్లా పేదరికాన్ని నిర్మూలించాలనేది ప్రభుత్వ సంకల్పమని సీఎం స్పష్టం చేశారు.

## భారత్‌పై ట్రంప్ సుంకాల దాడి: భాగస్వాములైన అమెరికా వాణిజ్య సంస్థలు

వాషింగ్టన్ : పలనాడు జ్యోతి: భారత్‌పై అమెరికా అధ్యక్షులు ట్రంప్ సుంకాల దాడిలో అక్కడి వాణిజ్య సంస్థలు కూడా భాగస్వామ్యమయ్యాయి. అమెరికా ఎగుమతులను పెంచేందుకు, టారిఫ్స్, నాన్ టారిఫ్‌లు మరియు నియంత్రణ అడ్డంకులను తగ్గించమని భారత్‌ను ఒత్తిడి చేయాల్సిందిగా సహా అమెరికా పరిశ్రమ సంఘాలు, కంపెనీలు ట్రంప్ ప్రభుత్వాన్ని కోరాయి. యుఎస్ చాంబర్ ఆఫ్ కామర్స్ (యుఎస్‌సిసి), కొలైషన్ ఆఫ్ సర్వీసెస్ ఇండిస్టీస్ (సిఎస్ఐ) మరియు ప్రముఖ బైక్ కంపెనీ హార్లే డేవిడ్సన్ వంటివి ఈ జాబితాలో ఉన్నాయి. ఏప్రిల్ 2న పరస్పర సుంకాల విధింపు ప్రకటనకు ముందు అమెరికా వాణిజ్య ప్రతినిధి (యుఎస్‌టిఆర్)కి ఈ మేరకు విజ్ఞప్తి చేశాయి. భాగస్వామ్య దేశాల చట్టవ్యతిరేక వాణిజ్య పద్ధతులపై యుఎస్‌టిఆర్ ఇటీవల సమీక్ష చేపట్టిన సంగతి తెలిసిందే.

భారత వినియోగదారులకు అవసరమైన ఔషధాలను తక్కువ ధరలకు పొందేందుకు వీలుగా, అలాగే ఆరోగ్య సంరక్షణ రంగంలో వాణిజ్యాన్ని, పెట్టుబడులను ప్రోత్సహించేలా ఔషధ తయారీ ఉత్పత్తులపై భారత్ దిగుమతి సుంకాలను తగ్గించాలని అమెరికాలోని అతిపెద్ద వాణిజ్య సంప్రదింపుల సంస్థ యుఎస్‌సిసి కోరింది.

# విద్యా వ్యవస్థ ఆర్ఎస్ఎస్ అధీనంలోకి వెళ్తే దేశం నాశనమే

న్యూఢిల్లీ, పలనాడు జ్యోతి : విద్యావ్యవస్థ పూర్తిగా రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ అధీనంలోకి వెళ్లిపోతే దేశం నాశనమవుతుందని కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ అన్నారు. ఆయా పార్టీల సిద్ధాంతాలు, విధానాల విషయంలో 'ఇండియా' కూటమి భాగస్వామ పార్టీల మధ్య సల్ప తేడాలు ఉండవచ్చునీ, కానీ దేశ విద్యా వ్యవస్థ విషయంలో ఎప్పుడూ రాజీపడలేదని చెప్పారు. నిరుద్యోగ సమస్య, జాతీయ విద్యా విధానానికి వ్యతిరేకంగా ఇండియా కూటమి పార్టీల అనుబంధ విద్యార్థి సంఘాలు ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద సోమవారంనాడు నిరసన తెలిపాయి.

రాహుల్ గాంధీ ఈ సందర్భంగా మాట్లాడుతూ.. "దేశ భవిష్యత్తు, విద్యా వ్యవస్థను ఒక సంస్థ నాశనం చేయాలని చూస్తోంది. ఆ సంస్థ పేరు రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్. విద్యావ్యవస్థ వారి చేతుల్లోకి వెళ్తే దేశం నాశనమవుతుంది. ఎవరికీ ఉపాధి అవకాశాలు రావు" అని అన్నారు. ఇండియన్ యూనివర్శిటీల వైస్ ఛాన్సలర్లపై ఆర్ఎస్ఎస్ అధిపత్యం చెలాయిస్తోందని, రాబోయే రోజుల్లో రాష్ట్ర యూనివర్శిటీల వీసీలను కూడా ఆర్ఎస్ఎస్ సిఫారసుతోనే నియమిస్తారని, దీనిని మనం ఆపాలని, ఈ విషయాలన్నీ విద్యార్థుల ముందుకు విద్యార్థి సంఘాలు తీసుకువెళ్లాలని సూచించారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గత వారం పార్లమెంటులో మహాకుంభ్ ప్రస్తావన చేశారని, నిరుద్యోగం, ద్రవ్యోల్బణం గురించి కూడా ఆయన మాట్లాడి ఉంటే బాగుండేదని రాహుల్ అన్నారు. విద్యా వ్యవస్థపై కూడా ఒక్క ముక్క మాట్లాడలేదని అన్నారు.




దేశంలోని వనరులన్నింటినీ అదానీ, అంబానీలకు, సంస్థలన్నింటినీ ఆర్ఎస్ఎస్‌కు అప్పగించడమే వారి మోడల్ అని విమర్శించారు. గత నెలలో యూజీసీ డ్రాఫ్ట్ రెగ్యులరేషన్స్‌కు వ్యతిరేకంగా ఢిల్లీలో డీఎంకే నిర్వహించిన నిరసన కార్యక్రమంలోనూ రాహుల్ పాల్గొన్నారు. యూనివర్శిటీలు, కాలేజీల్లో టీచర్లు, సిబ్బంది నియామకాలకు సంబంధించిన యూజీసీ డ్రాఫ్ట్ రెగ్యులేషన్స్ కేవలం ఒకే చరిత్ర, ఒకే సంప్రదాయం, ఒకే భాషను బలవతంగా రుద్దాలనే ఆర్ఎస్ఎస్ ఎజెండాను ముందుకు తీసుకువెళ్లే ప్రయత్నంగా ఆయన పేర్కొన్నారు.

# ముస్లిం రిజర్వేషన్ల అంశంపై రాజ్యసభలో రభస

న్యూఢిల్లీ, పలనాడు జ్యోతి : కర్ణాటక రాష్ట్రంలోని ప్రభుత్వ కాంట్రాక్ట్ లలో ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ఆ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయం ఇవాళ రాజ్యసభను అట్టుడికించింది. ముస్లింలకు రిజర్వేషన్ కల్పించేందుకు కాంగ్రెస్ రాజ్యాంగాన్ని సవరిస్తుందని కర్నాటక ఉప ముఖ్యమంత్రి డి.కె. శివకుమార్ చేసిన వ్యాఖ్యలను బిజెపి సభ్యులు రాజ్యసభలో తీవ్రంగా ఖండించారు. కర్ణాటక ప్రభుత్వం రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరిస్తోందని ఆందోళనకు దిగారు. దీంతో ఇవాళ రాజ్యసభ ప్రారంభమైన కొద్ది సేపటికే వాయిదా పడింది. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజు ఈ విషయాన్ని సభలో లేవనెత్తగా బిజెపి సభ్యులు కాంగ్రెస్ అధ్యక్షుడు, ప్రతిపక్ష నాయకుడైన మల్లికార్జున్ ఖర్గే దీనికి సమాధానం చెప్పాలని డిమాండ్



చేశారు. కర్నాటక ప్రభుత్వ టెండర్లలో ముస్లిం కాంట్రాక్టర్లకు నాలుగు శాతం కోటా ఇచ్చేందుకు ఆ రాష్ట్ర ప్రభుత్వం చట్టం తీసుకువచ్చిన సంగతి తెలిసిందే. దీనిని బీజేపీ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఇటువంటి బిల్లు రాజ్యాంగ విరుద్ధమని, కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయంపై కోర్టుకు వెళ్తామని కర్నాటక బీజేపీ ఇప్పటికే హెచ్చరించింది. కాగా, కర్నాటక ట్రాన్స్‌పరెన్సీ ఇన్ పబ్లిక్ ప్రొక్యూర్మెంట్ చట్టంలో సవరణ తీసుకువచ్చి, కేటగిరీ 2బీ కింద రిజర్వేషన్ విధానాన్ని అమలు చేయనున్నట్లు సీఎం సిద్ధరామయ్య ప్రకటించారు. దీంతో కేటీపీపీ చట్టం కింద ఇకపై ముస్లిం కాంట్రాక్టర్లు సుమారు రూ. రెండు కోట్ల మేర విలువ కలిగిన ప్రభుత్వ పనులు చేసేందుకు అర్హులవుతారు.

# మేయర్‌కు షోకాజ్ నోటీసులు.. 15 రోజుల్లో సమాధానం చెప్పాలి

కడప,పలనాడు జ్యోతి : పలు ఆరోపణల నేపథ్యంలో కడప మేయర్, వైసీపీ నేత సురేశ్ బాబుపై విజిలెన్స్ విచారణ పూర్తయింది. దీంతో ఆయనకు రాష్ట్ర ప్రభుత్వం సోమవారం షోకాజ్ నోటీసులు జారీ చేసింది.మేయర్ పదవి నుంచి ఎందుకు తొలగించకూడదో 15 రోజుల్లో సమాధానం చెప్పాలని ఆ నోటీసుల్లో మేయర్ సురేశ్ బాబుకు ప్రభుత్వం స్పష్టం చేసింది. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఈ షోకాజ్ నోటీసులపై సమాధానం చెప్పాలంటూ మేయర్ సురేష్ బాబును టీడీపీ పోలీట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాస్ రెడ్డి డిమాండ్ చేశారు. ఆ క్రమంలో సోమవారం విలేకర్ల సమావేశంలో శ్రీనివాస్ రెడ్డి మాట్లాడారు. కడప నగర పాలక సంస్థలో మొత్తం 50 డివిజన్ల ఉన్నాయి. వాటిలో 49 డివిజన్లు వైసీపీ గెలుచుకుంది. ఈ నేపథ్యంలో నగరంలో మేయర్ సురేష్ బాబు తన ఇష్టా రీతిగా కాంట్రాక్టులు కేటాయించారనే ఆరోపణలు ఉన్నాయి. అంతేకాకుండా.. తన కుటుంబ సభ్యులకు సైతం కాంట్రాక్ట్‌లు కేటాయించినట్లు విమర్శలు వెల్లువెత్తాయి. అయితే కూటమి ప్రభుత్వం కొలువు తీరింది. అనంతరం కడప ఎమ్మెల్యే, టీడీపీ నేత మాధవి రెడ్డి.. కార్పొరేషన్‌లో చోటు చేసుకున్న అవినీతిని ఎండగడుతూన్నారు. ఆ క్రమంలో మేయర్ సురేష్ బాబు వ్యవహరిస్తున్న తీరుతోపాటు ఆయన అవినీతిని సైతం వెలుగులోకి తీసుకు వస్తున్నారు. అందులోభాగంగా ఆయన తన కుటుంబ సభ్యులకు సైతం కాంట్రాక్ట్ కేటాయించినట్లు ఆరోపణలు వచ్చాయి. వీటిపై విజిలెన్స్



విచారణ జరపాలంటూ రాష్ట్రప్రభుత్వానికి ఎమ్మెల్యే మాధవి రెడ్డి ఫిర్యాదు చేశారు. ఈ వ్యవహారంపై విజిలెన్స్ విచారణకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. ఈ విచారణలో మేయర్ అవినీతి వ్యవహారం బట్టబయిలు అంది. ఈ నేపథ్యంలో మేయర్ పదవికి ఎందుకు రాజీనామా చేయకూడదో 15 రోజుల్లో వివరణ ఇవ్వాలంటూ ప్రభుత్వం షోకాజ్ నోటీసులు జారీ చేసింది.

# చంద్రబాబుకు జగన్ తాజా అల్టిమేటం..!!

పులివెందుల,పలనాడు జ్యోతి : మాజీ సీఎం జగన్ మరోసారి ప్రభుత్వాన్ని టార్గెట్ చేసారు. రైతులను ప్రభుత్వం మోసం చేస్తోందని ఆరోపించారు. కష్టాల్లో ఉన్న రైతులను ఆదుకోవాల్సిన ప్రభుత్వం..పట్టించకోవటం లేదని జగన్ మండిపడ్డారు. రైతుభరోసా ఇవ్వకుండా రైతులను ఇబ్బందులకు గురి చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేసారు. తాము తిరిగి అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేసిన జగన్.. తమ హయాంలో రైతుల కష్టాలకు పరిష్కారం చూపించామని చెప్పుకొచ్చారు. ఇదే సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు కు జగన్ అల్టిమేటం జారీ చేసారు.

పులివెందులలో జగన్

కూటమి ప్రభుత్వ రైతులను పట్టించుకోవటం లేదని మాజీ సీఎం జగన్ విమర్శించారు. అకాల వర్షాలకు దెబ్బ తిన్న రైతులకు ప్రభుత్వం రైతులకు ఇన్స్యూరెన్స్, ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చి ఆదు కోవాలని ఆయన డిమాండ్ చేశారు. తాతిరెడ్డిపల్లిలో అకాల వర్షం కారణంగా పడిపోయిన అరటి పంటలను పరిశీలించారు. రైతులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేసారు. ప్రభుత్వం స్పందించకపోతే రైతుల కోసం పోరాటం చేస్తామని జగన్ అల్టిమే టం జారీ చేసారు. ఇలాంటి సమయంలో ప్రభుత్వం మానవత్వంతో వ్యవహరించాలని సూచిం



చారు. కూటమి ప్రభుత్వంలో ఉచిత పంటల బీమాను ఎత్తేశారని విమర్శించారు.

ప్రభుత్వం ఆదుకోవాలి

చంద్రబాబు ప్రభుత్వంలో రైతులకు సున్నా వడ్డీ రుణాలు కూడా అందడం లేదన్నారు. రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ, ఇన్స్యూరెన్స్ ఇవ్వాలని డిమాండ్ చేసారు. ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకే ఈ పర్యటన చేస్తున్నట్లు వెల్లడించారు. అకాల వర్షాల కారణంగా రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని వివరించారు. రైతులపై కూటమి ప్రభుత్వం కపట ప్రేమ చూపుతోందని ధ్వజమెత్తార. వర్ షాలు, గాలులతో పంట నష్టం తీవ్రంగా ఏర్పడిందని చెప్పుకొచ్చారు. నెల కింద రూ.26వేలు ధర పలికితే ఇప్పుడు ఎవరూ కొనడం లేదని వివరించారు. వైసీపీ హయాంలో ఉచిత పంటల బీమా రైతులకు హక్కుగా ఉండేదన్నారు. ప్రతీ రైతుకు న్యాయం చేసామని చెప్పారు. అరటి సాగులో ఏపీ లోనే పులివెందుల నంబర్ వన్ స్థానంలో ఉందని చెప్పుకొచ్చారు.

తిరిగి అధికారంలోకి

వైసీపీ హయాంలో రూ.25కోట్లతో ఇంటిగ్రేటెడ్ కోల్డ్ స్టోరేజ్‌లు ఏర్పాటు చేశామని జగన్ చెప్పుకు చ్చారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇంటిగ్రేటెడ్ కోల్డ్ స్టోరేజ్‌లు కూడా వాడుకోలేక పోతు న్నారని విమర్శించారు. యూజర్ ఏజెన్సీకి అప్పగించి ఉంటే నష్టం జరిగేది కాదన్నారు. మళ్లీ అధికారంలోకి వచ్చేది తామేనని జగన్ ధీమా వ్యక్తం చేసారు. మళ్లీ ప్రతీ రైతు కళ్లలో ఆనందం కనిపించేలా చేస్తామని హామీ ఇచ్చారు.

# నీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకోవాలని చంద్రబాబు ఆదేశం

అమరావతి, పలనాడు జ్యోతి : వేసవి కాలంలో తాగునీటి సమస్యను ఎదుర్కొనే ప్రమాదాన్ని తగ్గించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక చర్యలను ప్రకటించారు. రాష్ట్రంలోని ఏ ప్రాంతంలోనూ తాగునీటి కొరత తలెత్తకుండా అధికారులకు కచ్చితమైన ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా వేసవిని దృష్టిలో ఉంచుకుని తగిన ముందస్తు ప్రణాళికను రూపొందించుకోవాలని, ప్రజలకు ఇబ్బంది కలగకుండా సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

సమీక్షలో ముఖ్యమంత్రి ఆదేశాలు

సచివాలయంలో జరిగిన సమీక్షలో డిజాస్టర్ మేనేజ్మెంట్, పంచాయతీ రాజ్, మున్సిపల్, ఆరోగ్య శాఖల అధికారులతో సీఎం చంద్రబాబు వేసవి ప్రణాళికపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వేసవి తాగునీటి సమస్య పరిష్కారానికి సంబంధించి వివిధ అంశాలపై చర్చించడంతో పాటు, అధికారులకు నిర్దిష్టమైన ఆదేశాలు ఇచ్చారు. వేసవి కాలంలో ఎండల తీవ్రత పెరిగే అవకాశం ఉండడంతో, ముందుగా వివిధ విభాగాల నుంచి సమాచారం సేకరించి ప్రజలకు అప్రమత్తత సూచనలు ఇవ్వాలని సీఎం సూచించారు. ముఖ్యంగా- ఎండ వేడిమి గురించి మొబైల్ అలర్ట్స్ ద్వారా సమాచారం అందించడం. ప్రజలకు నీటిని తగినన్ని సార్లు తాగేలా అవగాహన కల్పించడం. వడదెబ్బ సమస్యలను నివారించేందుకు మెడికల్ సెంటర్లను సిద్ధంగా ఉంచడం.

మజ్జిగ పంపిణీ కేంద్రాలు

వేసవి వేడిమిని దృష్టిలో ఉంచుకుని రాష్ట్రవ్యాప్తంగా చలివేంద్రాలు మరియు మజ్జిగ పంపిణీ కేంద్రాలు ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. ముఖ్యంగా బస్ స్టాండ్‌లు, మార్కెట్లు, కూలీలు ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ఈ కేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు. స్వచ్ఛంద సంస్థలు, ఎన్‌జీఓలు ముందుకు వచ్చినట్లయితే, వారికి పూర్తి సహకారం అందించాలని సూచించారు. రాయలసీమ, ప్రకాశం జిల్లాల్లో తాగునీటి సమస్య తలెత్తే అవకాశాన్ని గుర్తించి, ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ముఖ్యంగా-ఎండల్లో పశువులకు తగిన నీరు అందించేందుకు ప్రత్యేక చర్యలు. గ్రామాల్లో తాగునీటి సరఫరా మెరుగుపరిచేందుకు రూ. 35 కోట్లతో 12,138 నీటి తొట్ల నిర్మాణం. మున్సిపాలిటీల్లో నీటి సమస్య పరిష్కారానికి రూ. 39 కోట్ల విడుదల. చెరువుల పూడికతీత, ఫామ్ పాండ్స్



నిర్మాణం ద్వారా భూగర్భజలాలను రీఛార్జ్ చేయడం.

ఉపాధి హామీ పనులు

వేసవిలో ఉపాధి హామీ కూలీలకు తగిన పరిరక్షణ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. ముఖ్యంగా- ఉదయం 6 గంటల నుంచి 11 గంటల లోపు పనులు ముగించేందుకు వీలుగా మార్పులు. కూలీలకు పని ప్రదేశంలో తాగునీరు, ఊరట కేంద్రాల ఏర్పాట్లు. వడదెబ్బ నివారణకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచడం. మున్సిపల్ కార్మికులు ఎక్కువగా ఎండలో పని చేయాల్సి వస్తుంది. అందువల్ల: మధ్యాహ్నం 12 గంటల నుంచి 4 గంటల లోపు బయట పనులు అప్పగించకుండా ఉండాలి. అన్ని ఆసుపత్రుల్లో వడదెబ్బ చికిత్సకు ప్రత్యేక విభాగాల ఏర్పాటు. మారుమూల ప్రాంతాల్లో దోమల నివారణ చర్యల చేపట్టడం. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రభుత్వం సమగ్ర ప్రణాళికను రూపొందించింది. తాగునీటి సమస్యలతో పాటు, వడదెబ్బ నివారణ, పశువులకు తగిన నీటి అందుబాటు, పాఠశాల విద్యార్థుల రక్షణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టింది. ముఖ్యంగా, విపత్తు నిర్వహణ, ఆరోగ్య శాఖ, మున్సిపల్ శాఖలు సమిష్టిగా పనిచేసి, ప్రజలకు కష్టాలు రాకుండా చూసేలా చర్యలు తీసుకుంటున్నాయి.

# హైదరాబాద్ లో బాలీవుడ్ టీవీ నటిపై దాడి

తెలంగాణ :పలనాడు జ్యోతి: హైదరాబాద్ నగరంలో బాలీవుడ్ నటిపై దాడి జరిగిన ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. ముంబైలో నివసించే ఓ 30 ఏళ్ల బాలీవుడ్, టీవీ నటి ఈ నెల 17వ తేదీన హైదరాబాద్ నగరానికి వచ్చారు. ఆమె స్నేహితురాలు ఒక షాప్ ప్రారంభోత్సవానికి ఆమెను ఆహ్వానించినట్లు సమాచారం. దీనిలో భాగంగానే.. ఆమెకు విమాన ప్రయాణ ఖర్చులు, పారితోషికం ఇస్తామని హామీ ఇవ్వడంతో ఆమె మార్చి 18వ తేదీన హైదరాబాద్‌కు వచ్చారు. హైదరాబాద్‌లో ఉన్న మాసబ్‌ట్యాంక్ శ్యామ్‌నగర్ కాలనీలోని ఒక అపార్ట్‌మెంట్‌లో ఆమె బస చేశారు. అక్కడ ఆమెకు కావలసిన వసతులను ఓ వృద్ధురాలు అందజేశారు. అయితే మార్చి 21వ తేదీన రాత్రి 9 గంటల సమయంలో ఆమె ఉంటున్న అపార్ట్‌మెంట్‌లోకి ఇద్దరు మహిళలు ప్రవేశించారు. వాళ్లతో కలిసి వ్యభిచారం చేయాలని టీవీ నటిని బలవంతం చేశారు. అదే రాత్రి 11 గంటల సమయంలో ముగ్గురు పురుషులు ఆమె గదిలోకి వెళ్లి.. తమతో గడపాలని ఒత్తిడి చేయడం ప్రారంభించారు. కానీ ఆ సమయంలో టీవీ నటి వారిని ప్రతిఘటించింది. కోపం తెచ్చుకున్న వాళ్లు ఆమెపై దాడి చేశారు. ఈ సమయంలో ఆమె గట్టిగా అరిచి తాను పోలీసులకు ఫిర్యాదు చేస్తానని బెదిరించడంతో ఆ ముగ్గురు



అక్కడ నుంచి పారిపోయారు. అయితే ఇద్దరు మహిళలు, ఒక వృద్ధురాలు ఆమెను బంధించి రూ.50 వేలు నగదుతో పారిపోయారు. బాధితురాలు డయల్ 100 ద్వారా పోలీసులకు సమాచారం ఇచ్చింది. పోలీసు సిబ్బంది వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని.. పరిస్థితిని అంచనా వేశారు. ఈ నేపథ్యంలో.. మాసబ్‌ట్యాంక్ పోలీసుల చొరవతో కేసు నమోదు చేశారు. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. బాధితురాలి నుండి వివరాలను సేకరించారు. ప్రస్తుతం.. నిందితుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. సదరు నటికి సంబంధించిన విషయాలను పోలీసులు గోప్యంగా ఉంచారు.

# జస్టిస్ యశ్వంత్ వర్మఅంశం చర్చకు రాకుండా అడ్డుకున్న బిజెపి

న్యూఢిల్లీ : పలనాడు జ్యోతి: ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి యశ్వంత్ వర్మకు సంబంధించిన తీవ్రమైన అంశం చర్చకు రాకుండా సోమవారం పార్లమెంటును బిజెపి అడ్డుకుందని కాంగ్రెస్ మండిపడింది. పార్లమెంటును వాయిదా వేసేందుకు బిజెపి "పూర్తిగా తప్పుడు" అంశాన్నీ ముందుకు తెచ్చిందని కాంగ్రెస్ కమ్యూనికేషన్ ప్రతినిధి జైరాం రమేష్ దుయ్యబట్టారు. " బిజెపి సభ్యులు సభను నడపకూడదని నిర్ణయించుకున్నట్లు కనిపిస్తోంది. చాలా రోజులుగా ఏదో ఒక సాకును వెతుక్కుంటూ (గందరగోళం సృష్టించడానికి ) తిరుగుతున్నారు " అని వయనాడ్ ఎంపి ప్రియాంక గాంధీ ఎద్దేవా చేశారు. సభ వాయిదా పడిన అనంతరం ఆమె పార్లమెంట్ ఎదుట మీడియాతో మాట్లాడారు. కర్టాణకలోని ప్రభుత్వ కాంట్రాక్టుల్లో ముస్లింలకు రిజర్వేషన్ల అంశాన్ని లోక్‌సభలో బిజెపి సభ్యులు లేవనెత్తిన సంగతి తెలిసిందే. ముస్లింలకు రిజర్వేషన్లు కల్పించేలా రాజ్యాంగాన్ని మార్చాలని ఉప ముఖ్యమంత్రి డి.కె.శివకుమార్ సూచించారని బిజెపి ఆరోపించింది. అయితే ఈ ఆరోపణలను శివకుమార్



తోసిపుచ్చారు. కర్ణాటక ప్రభుత్వ కాంట్రాక్టుల్లో ముస్లింలకు రిజర్వేషన్ల అంశంపై ట్రెజరీ మరియు ప్రతిపక్షాల మధ్య వాగ్వివాదం జరగడంతో .. సోమవారం మధ్యాహ్నం లంచ్ సెషన్‌కు ముందు ఎటువంటి కార్యకలాపాలు నిర్వహించకుండానే రాజ్యసభ వాయిదా పడిన సంగతి తెలిసిందే.

# విచారణకు యాంకర్ శ్యామల హాజరు

తెలంగాణ :పలనాడు జ్యోతి: బెట్టింగ్ యాప్‌ల ప్రమోషన్ కేసులో ప్రముఖ యాంకర్, వైసీపీ అధికార ప్రతినిధి శ్యామల పంజాగుట్ట పోలీసుల ఎదుట సోమవారం విచారణకు హాజరయ్యారు. ఇప్పటికే ఇదే కేసులో విష్ణుప్రియ, రీతూ చౌదరిని పోలీసులు విచారించిన సంగతి విదితమే. ఆంధ్రా 365 అనే ఆన్‌లైన్ గేమింగ్ యాప్‌కు శ్యామల ప్రమోషన్ చేశారు. ఈ వ్యవహారంలో గత శుక్రవారం విచారణకు రావాలంటూ పోలీసులు ఆమెకు నోటీసులిచ్చారు. దీంతో తనపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాలంటూ హైకోర్టులో క్వాష్ పిటిషన్‌ను శ్యామల దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో ఆమెను అరెస్టు చేయవద్దని పోలీసులను



న్యాయస్థానం ఆదేశించింది. విచారణకు సహకరించాలని సూచించింది. బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేసిన కేసులో ఏడుగురు సినీనటులతోపాటు మరో 25 మందిపై మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేసిన విషయం విదితమే. వారిలో దగ్గుపాటి రానా, విజయ్ దేవరకొండ, మంచు లక్ష్మి, ప్రకాశ్‌రాజ్, నిధి అగర్వాల్ ఉన్నారు. మియాపూర్ ప్రగతినగర్‌కు చెందిన ప్రదీప్‌శర్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు ఎఫ్ఐఆర్ ఫైల్ చేశారు.

పలనాడు జ్యోతి
అక్షరమే ఆయుధంగా...
తెలుగు దినపత్రిక
RNI. No. APTEL/2023/86199
మంగళవారం.25.03.2025

# వారధి ట్రస్ట్ ద్వారా డాక్టర్ కాకర్ల రామచంద్రబాబు వితరణతో లబ్ధిదారులకు కళ్ళజోళ్ల పంపిణీ






జంగారెడ్డిగూడెం/మార్చి 24, పలనాడు జ్యోతి ప్రతినిధి ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం నాలుగో వార్డ్ ఇందిరానగర్ కాలనీలో కొలువైయున్న శ్రీ అభయ ఆంజనేయస్వామి వారి దివ్యసన్నిధిలో సోమవారం ఉదయం వందమంది లబ్ధిదారులకు వారధి ట్రస్ట్ వ్యవస్థాపకుడు, శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ నిర్మాణకర్త మరియు నాలుగో వార్డ్ కౌన్సిలర్ వలవల తాతాజీ ఆధ్వర్యంలో డాక్టర్ కాకర్ల రామచంద్ర బాబు వితరణతో అందజేసిన 30 వేల రూపాయలు విలువగల కళ్ళజోళ్లను పంపిణీ చేశారు వలవల తాతాజీ మాట్లాడుతూ ఫిబ్రవరి 9 న జరిగిన శ్రీ అభయ ఆంజనేయస్వామి వారి అష్టమ వార్షికోత్సవంలో భాగంగా వారధి ట్రస్ట్, రాజమండ్రికి చెందిన గౌతమి నేత్రాలయ వారి సౌజన్యంతో నిర్వహించిన ఉచిత నేత్రవైద్య శిబిరంలో పరీక్షలు చేపట్టిన నేత్రవైద్య నిపుణులు సూచించిన వందమంది లబ్ధిదారులకు తమ చిన్ననాటి మిత్రుడు జంగారెడ్డిగూడెం సుశీల హాస్పిటల్ అధినేత డాక్టర్ కాకర్ల రామచంద్రబాబు వ్యక్తిగత వితరణతో కళ్ళజోళ్ళు ఉచిత పంపిణీ నిమిత్తం అందజేశారని వాటిని ఈరోజు లబ్ధిదారులకు పంపిణీ చేశామని ప్రతి సంవత్సరం ఇదే రీతిలోడాక్టర్ కాకర్ల ఇస్తున్న సహకారంకు వారధి టెస్ట్ తరఫున ధన్యవాదాలు తెలిపారు. పాల్గొన్న సామాజికవేత్త కేఎల్ఎన్ ధనకుమార్ మాట్లాడుతూ వారధి ట్రస్ట్ నిస్వార్థ, పారదర్శక సేవా నిరతి దాతల హృదయాలను తాకిందని, వలవల తాతాజీ తోటి తమ స్నేహబంధాన్ని కొనసాగిస్తూ సేవాసహకారం అందిస్తున్న డాక్టర్ కాకర్ల రామచంద్రబాబు స్నేహవారధిగా నిలిచారని అన్నారు అనంతరం లబ్ధిదారులకు కళ్ళజోళ్ళు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వలవల మేరీ సుశీలా, మద్దిపాటి శ్రీను,గుర్రం వీరబాబు,పెదవేగి రాంబాబు,బసవరాజు వేణు తీయాల ప్రసన్నదివాస్ సింగ్, కాసగాని రామారావు,తియ్యాల ప్రసాదుతో పాటు వారధి ట్రస్ట్ సభ్యులు,శ్రీఅభయాంజనేయ స్వామి వారిఆలయ కమిటీ పాల్గొన్నారు

# ప్రభుత్వ భూములు కాపాడండి, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయండి తువ్వర ప్రవీణ్ కుమార్





కొడవలూరు గ్రామ రెవిన్యూ పరిధిలో విలువైన ప్రభుత్వ భూమి - ఆక్రమణ

సర్వే నెం. 411-2సి, 411/2-1ఎ1, 411/2ఎ, 411/2-1ఎ2, 411/2-1బి

ఎల్.పి.నెం.49,133

ఆక్రమణ:- వై.ఎస్.ఆర్.సి.పి.నేత పోశంరెడ్డి సునీల్ కుమార్ రెడ్డి, నార్తురాజుపాళెం బిట్-1, ఎమ్.పి.టి.సి. అనిల్‌కుమార్ రెడ్డి

మొత్తం విస్తీర్ణం : 3.37 సెంట్లు

ప్రస్తుతం ప్రభుత్వ అధీనంలో వున్నది.

ప్రస్తుతం భూమి విలువ: 1 కోటి యాభై లక్షలు.

ప్రదేశం: శ్రీ వేంకటేశ్వర కాలేజి దగ్గర


కొడవలూరు( పలనాడు జ్యోతి) మార్చి 24 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గం కొడవలూరు మండలం కొడవలూరు మండల రెవెన్యూ కార్యాలయంలో ఉన్న తహసీల్దార్ కి వినతిపత్రం ఇచ్చి రాజుపాలెం గ్రామంలో ఉన్న కొడవలూరు మండలం రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 380ఏ/ 380/ బి ప్రభుత్వ భూమిపై 2013 నుంచి స్టేటస్ కొనసాగుతూ ఉన్నది, దయచేసి విలువైన ప్రభుత్వ భూమి 5 ఎకరాల 15 సెంట్లు స్టే ఆర్డర్ ప్రభుత్వ హైకోర్టు జి పి తో మాట్లాడి వికెట్ చేపించాల్సిందిగా కోరుచున్నాను. ఇటీవల జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు సర్వే నెంబర్ 411 ఏ 1,ఏ2 ఎకరాల 37 సెంట్లు ప్రభుత్వ భూమి నిషేధిత జాబితాలో చేర్చవలసిందిగా జాయింట్ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు, దాంట్లో ప్రభుత్వ హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేయవలసిందిగా మండల తహసీల్దార్ ని కోరడం జరిగింది.

# వెంకటేశ్వర స్వామి కళ్యాణంలో ఎమ్మెల్యే కావ్య



కావలి పలనాడు జ్యోతి కావలి రూరల్ మండలం కొత్తసత్రం గ్రామంలో జరిగిన వెంకటేశ్వర స్వామి కల్యాణ మహోత్సవంలో కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి సోమవారం పాల్గొన్నారు. ముందుగా గ్రామానికి విచ్చేసిన శాసనసభ్యులకు ఘన స్వాగతం పలికారు. రాముల వారి గుడిలో పూజలు నిర్వహించారు. అనంతరం వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకొని తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. స్వామివారి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలందరికీ ఉండాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రామ ప్రజలు తెలిపిన ప్రతి సమస్యను త్వరలోనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలు విశ్వాసం కోల్పోయారు



పల్నాడుజ్యోతి :(భద్రాచలం) మార్చ్ 24, కెసిఆర్ ప్రభుత్వంలో నిర్మించిన డబల్ బెడ్ రూములు కేసీఆర్ ప్రభుత్వంలో మంజూరు అయిన డంపింగ్ యార్డ్ ప్రారంభించి గొప్పలు చెప్పడం హాస్యాస్పదంఅని 15 నెలల కాలంలో భద్రాచలం పట్టణం అభివృద్ధికి శాశ్వత పరిష్కారం కాంగ్రెస్ ఏం చూపిందనిపట్టణ ప్రజలకు ఇసుక కొరతకు ఎప్పుడు పరిష్కారం చూపుతారనికరకట్ట మధ్యలో ఆగినట్టేనా కెసిఆర్ ప్రభుత్వంలో ఇచ్చిన నిధులు తప్ప కాంగ్రెస్ కరకట్టకు ఒక రూపాయి ఇవ్వలేదని బిఆర్ఎస్ నేత రావులపల్లి రాంప్రసాద్ విమర్శించారు భద్రాచల పట్టణంలోని అంబేద్కర్ సెంటర్లో పాత్రికేయులతో బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ మాట్లాడారు కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు విశ్వాసం కొలిపోయారని గత ప్రభుత్వంలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు మూడు రంగుల జండా కలర్లు వేసి మా ప్రభుత్వంలో ఇచ్చాము మేము కట్టాం అని గొప్పలు చెప్పడం చాలా హాస్యాస్పదంగా ఉందని అన్నారుగత ప్రభుత్వంలో భద్రాచలం పట్టణ ప్రజలకు డంపింగ్ యార్డ్ నిర్మాణం కొరకు నిధులు కేటాయించి నిర్మించింది కేసీఆర్ ప్రభుత్వం అని దాన్ని కూడా ప్రారంభించి మేమే చేశామని చెప్పుకోవడం విడ్డూరంగా ఉందని 15 నెలల కాలంలో కాంగ్రెస్ భద్రాచలం పట్టణాభివృద్ధికి శాశ్వత పరిష్కారం ఏమి చూపిందని రావులపల్లి రాంప్రసాద్ విమర్శించారు నియోజవర్గ ప్రధాన రహదారులు అధ్వానంగా తయారయ్యాయని దుమ్ముగూడెం మండలం తూరుబాక గ్రామంలో వంతెన కూలిపోయి ఇప్పటికి ఏడుగురు మరణించారని వెంకటాపురం మండలంలో ఇసుక లారీల లోడు తట్టుకోలేక మరో వంతెన కూలిపోయిందని కనీసం నూతనంగా వంతెనలు నిర్మాణానికి అధికార ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ చర్యలు తీసుకోవడం లేదని డైవర్షన్ రోడ్లు వేసి డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు కెసిఆర్ ప్రభుత్వంలో 38 కోట్ల రూపాయలతో కరకట్ట నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తే పనులు మధ్యలోనే ఆగిపోయాయని కనీసం ఒక రూపాయి కూడా అదనంగా కాంగ్రెస్ ప్రభుత్వం కరకట్ట మీద ఖర్చు చేయలేదని అన్నారు కేవలం గత ప్రభుత్వం నిర్మించిన భవనాలు గత ప్రభుత్వం వేసిన రోడ్లు తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది ఏమీ లేదని ఏద్దేవా చేశారు ఇప్పటికైనా ప్రభుత్వం ప్రజల సమస్యలు పరిష్కారం చేయాలని అంతేగాని ఈ ప్రచార ఆర్భాటాలు తగ్గించి ప్రజలపై దృష్టి పెట్టాలని కోరారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్, మండల పార్టీ కో కన్వీనర్ రేపాక పూర్ణచంద్రరావు, మండల పార్టీ సీనియర్ నాయకులు కొల్లం జయ ప్రేమ కుమార్,దుమ్ముగూడెం మండల నాయకులు బోల్లి వెంకటరావు, కాలువ పూర్ణయ్య, కొత్త మల్లేష్, భక్తుల నరసింహులు, అంబటి కర్ర కృష్ణ, ఇమంది నాగేశ్వరరావు, మొరాల డానియల్ ప్రదీప్,ఖాదర్, కొలిపాక శివ,మోహన్ రావు తదితరులు ఉన్నారు

# ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా ప్రదర్శన, అవగాహన సదస్సు




క్రోసూరు పలనాడు జ్యోతి మార్చి 24. ప్రజలందరూ టీబి రహిత భారత్ కు సహకరించండి వైద్యాధికారులు ధనుష్, మహమ్మద్ షాద్, సిరి చందన అన్నారు. ప్రపంచ టీబి వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా సోమవారం పల్నాడు జిల్లా క్రోసూరు మండలం క్రోసూరులో పిహెచ్సి ఆధ్వర్యంలో ప్రదర్శన, అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి అమరావతి బస్టాండ్ మీదగా ఎన్టీరామారావు విగ్రహం వరకు సాగింది. ఈ సందర్భంగా సిబ్బంది టీబీ ఓడిపోతుంది-దేశం గెలుస్తుంది మన అందరి పంతం-టీబి అంతము వేయించు బీసీజీ టీకా -నిరోధించు టీబి రాక చేయి చేయి కలుపుదాం-టీబి ని తరిమికొడదాం పూర్తి కాలం మందులు వాడండి-టీబీ వ్యాధి నుండి విముక్తి పొందండి అంటూ నినాదాలు ఇచ్చారు. ప్రదర్శన అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరిగిన అవగాహన సదస్సులో వైద్య అధికారులు ధనుష్, షాద్, సిరి చందనలు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీబి వ్యాధి నివారణ సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరు శ్రద్ధ వహించాలని టీబి నివారణకు కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. క్షయ వ్యాధి అంటువ్యాధి అని ముఖ్యముగా పోషకాహార లోపం ఉన్నవారికి వచ్చే అవకాశం ఎక్కువగా ఉన్నదన్నారు. టీబి వ్యాధిగ్రస్తులు తగ్గినప్పుడు తుమ్మినప్పుడు తుంపర్ల ద్వారా గాలిలో సూక్ష్మ క్రిములు కలిగి టీబీ వ్యాధిని ఆరోగ్యం వ్యాపింప చేస్తారని తెలిపారు. రెండు వారాలకు మించి దగ్గు ఉండటం, దగ్గినప్పుడు కళ్ళే పడటం, దానితోపాటు రక్తం పడటం, తరచుగా జ్వరం రావడం, చాతిలో నొప్పి ఉండటం, అకారణంగా బరువు తగ్గటం, ఆకలి మందగించడం ఈ వ్యాధి లక్షణాలు అన్నారు. పైన పేర్కొన్న లక్షణాలు ఉన్నవారు తప్పక సమీపాసుపత్రిని సందర్శించాలన్నారు. కొత్తగా గుర్తించిన రోగులు చికితాకాలం ఆరుమాసములు క్షయరోగి వారానికి 7 రోజులు చొప్పున ఆరు నెలలు మందులు క్రమం తప్పకుండా వేసుకుంటే వ్యాధి నయమవుతుందన్నారు.క్షయ రోజుకి పోషకాహారం తీసుకోవడానికి ప్రభుత్వం వారు నెలకు వెయ్యి రూపాయలు బ్యాంక్ అకౌంట్ లో జమ చేస్తారని తెలిపారు. ఈ సందర్భంగా 20 మంది క్షయ రోగులకు పౌష్టికాహారం కిట్ లను ఆరోగ్య కార్యకర్త హైమావతి వారి తండ్రి సూరే జయ రావు జ్ఞాపకార్థం ఆమె విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్, సిహెచ్ఓ సాంబశివరావు, సీనియర్ టీబి ట్రీట్మెంట్ సూపర్వైజర్ బి సౌజన్య, ఆరోగ్య పర్యవేక్షకుడు శివుడు, ఆరోగ్య కార్యకర్తలు, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లు, ఆశా కార్యకర్తలు, ల్యాబ్ టెక్నీషియన్ ప్రభాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# శాంభవి సహిత స్వయంభూ లింగేశ్వర స్వామికి పూజలు



విడవలూరు( పలనాడు జ్యోతి ) మార్చి 24 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా విడవలూరు మండలం అన్నా రెడ్డిపాలెం ఎలగాలమ్మ గుంట మధ్య ఉన్న శ్రీ శాంభవి సమేత స్వయంభూ లింగేశ్వర స్వామికి విశేష పూజలు నిర్వహించినారు స్వామికి తైలాభిషేకం పాలాభిషేకం పూల అలంకరణతో స్వామి వారికి అభిషేకములు మరియు కార్యక్రమం నిర్వహించడం జరిగింది పూల అలంకరణ అలంకరించడంలో భక్తులకు దర్శనం దర్శించుకుని వాళ్ళ మొక్కులు తీర్చుకున్నారు అనంతరం భక్తులకు అన్నదానం చేసినారు ఈ కార్యక్రమంలో అన్నా రెడ్డిపాలెం చెందిన విడవలూరు శ్రీనివాసులు - సంపూర్ణ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు

# మెడికల్ షాపులో నిషేధిత ఔషధాలు

## - వసూల్ 'మత్తు' లో డ్రగ్ అధికారులు - శివసేన



గుంటూరు పలనాడు జ్యోతి మార్చి 24. గుంటూరు శివసేనపార్టీ రాష్ట్ర కార్యాలయంలో విలేకరుల సమావేశంలో రాష్ట్ర అద్యక్షులు వినోదుల నరసింహారావు మాట్లాడుతూ రాష్ట్రములో మెడికల్ షాప్స్ పై విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ దాడులలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా మెడికల్ షాప్లో శుక్రవారం తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా తనిఖీ బృందాలు నిషేధిత మందులను పెద్ద మొత్తంలో స్వాధీనం చేసుకోవడం జరిగిందని, దీని వెనుక అధికార మరియు ప్రతిపక్ష నాయకుల హస్తం ఉందని శివసేనపార్టీ ఆరోపిస్తున్నారు .రాష్ట్రంలో మరియు ఉమ్మడి గుంటూరు జిల్లా లో ఆసుపత్రికి అనుబంధంగా ఉన్న అనేక మెడికల్ షాప్స్ ల్లో కాలం చెల్లిన ఇంజెక్షన్లు, మందులను అమ్ముతున్నప్పటికీ డ్రగ్ కంట్రోల్ అధికారులు తనిఖీలు చేయకుండా వసూల్ "మత్తు"లో ఉండి చూసి చూడనట్లుగా ప్రజల ఆరోగ్యానికి రక్షణ లేకుండా చేస్తున్నారని అటువంటి అధికారులున్నీ సస్పెండ్ చేయాలనీ శివసేనపార్టీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.చట్టవిరుద్ధ పనులకు పాల్పడుతున్న కారకులపై కేసులు నమోదు చేసి లైసెన్సును రద్దుచేయాలని రాష్ట్ర అధ్యక్షులు నరసింహ రావు కోరారు.అదేవిధంగాఈగల్‌టీంఐజీరవికృష్ణకి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు .ఈకార్యక్రంలో జిల్లా అధ్యక్షకులు గోవిందసింగ్ ,రాష్ట్ర కార్యదర్శి వినయ్ కుమార్ పాల్గొన్నారు.

# క్షయ వ్యాధి వ్యాధి పై అవగాహన ర్యాలీ.




పలనాడు జ్యోతి మార్చి 24 :అయినవిల్లి మండలం వీరవల్లిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు.అనంతరం మానవహారం నిర్వహించి ,టీబీ వ్యాధి పై అవగాహన కల్పించారు. రెండు వారాల మించి దగ్గు, జ్వరం, కళ్ళే లో రక్తం పడటం, బరువు తగ్గడం, రాత్రి పూట చెమటలు పట్టడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రి కి వచ్చి పరీక్ష చేయించుకోవాలని విజ్ఞప్తి చేసారు.వ్యాధి నిర్ధారణ అయితే ఉచితంగా మందులు పంపిణీ చేస్తామని ప్రభుత్వం నెలకు 500 రూపాయిలు 6 నెలలు ఆర్ధిక సహాయం చేస్తుందని గ్రామస్తులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి.విజయ్, సూపర్వైజర్ ఎం రామారావు, ల్యాబ్ టెక్నీషియన్ నరేష్ బాబు,ఏఎన్ఎంలు, ఎమ్.ఎల్.హెచ్.పీ లు, ఆశా వర్కర్స్ ,పీహెచ్సీ వైద్య సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# అమరావతి మండల తాసిల్దార్ కార్యాలయంలో చలివేంద్రం ఏర్పాటు.




అమరావతి పలనాడు జ్యోతి మండల తాసిల్దార్ కార్యాలయంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఎండలు 35 నుంచి 40 డిగ్రీలు నమోదు కావడంతో ప్రజలు దాహార్తికి ఇబ్బంది పడకుండా ఉండేందుకు తాసిల్దార్ డానియల్ మంచినీటి సౌకర్యం కల్పించారు. మండలాల్లోని గ్రామాల నుండి వచ్చిన రైతులకు వేసవి దాహాన్ని తీర్చేందుకు మండల రెవెన్యూ కార్యాలయం వారు చలివేంద్రం ఏర్పాటు చేశారు. వచ్చిన రైతులు మట్టి కుండలో చల్లని నీళ్లు తాగి చాలా మంచి పని చేశారని మండల అధికారులను అభినందించారు.

# దళితులకు స్మశాన వాటిక కేటాయించాలి

## ఆచంట నియోజవర్గ శాసనసభ్యులు పితాని సత్యనారాయణ కి వినతి పత్రం అందజేసిన మాల మహానాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు నన్నేటి పుష్ప రాజ్



పశ్చిమగోదావరి జిల్లా: పెనుగొండ/ ఆచంట :మార్చి 24: పెనుమంట్ర మండలం ఆలమూరు గ్రామంలో దశాబ్దాల కాలంగా దళితులకుస్మశాన వాటిక లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మాల మహానాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు నన్నేటి పుష్ప రాజ్ అన్నారు ఈ సందర్భంగా శాసనసభ్యులు పితాని సత్యనారాయణకి ఓడూరు సంబంధించి గట్టుపై దళితుల సమాధులు తూతూ మంత్రంగా జరుగుతున్నాయని శాశ్వత పరిష్కారం దిశగా ప్రభుత్వం పయనించాలని గతంలో మూడు రోజులు పాటు దీక్షలు చేశామని అధికారులు స్పందించి తాత్కాలికంగా గట్టును చూపించారు తప్ప ఇప్పుడు వరకు స్మశాన వాటికకు స్థలం ప్రభుత్వం కేటాయించకపోవడం దారుణమని నియోజవర్గ ఎమ్మెల్యే వీటిపై స్పందించాలని ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకొచ్చి దళితులకు స్మశాన వాటికను కేటాయించేలా కృషి చేయాలని అన్నారు మీ సందర్భంగా పితానిసత్యనారాయణ మాట్లాడుతూ శాశ్వత పరిష్కారం దిశగా స్థలం కేటాయించి ఇబ్బంది లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కోలాటి ప్రసాదరావు పెనుమంట్ర మండల అధ్యక్షులు కుసుమే వెంకటేశ్వరరావు, విప్పర్తి శ్రీను, పెదపూడి రాజారావు, మాత వెంకటేశ్వర్లు, ఏలేటి చిట్టిబాబు, కోట నాగేంద్ర, సాక శ్రీను , మురాల ధర్మరాజు, బత్తిన మధు, గద్దం రామారావు, పలివెల వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు

# డబ్బులు ఎగ్గొట్టిన దౌర్భాగ్యపు వెధవ



ఏం. వెంకట సత్యనారాయణ అనే వ్యక్తి సీతానగరం జర్నలిస్టుగా పనిచేస్తూ సంస్థ కట్టవలసిన డబ్బులు కట్టకుండా వాడుకొని కంపెనీ మోసం చేశాడు. ఈ వ్యక్తికి ఏ పేపర్ లోనూ జాయిన్ చేసుకోవద్దని మనవి

ఇట్లు
ఎడిటర్
పలనాడుజ్యోతి


# 52 వ డివిజన్ లో ఇఫ్తార్ విందు కార్యక్రమానికి హాజరైన.. పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి



నెల్లూరు (పలనాడు జ్యోతి) మార్చి 23 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా నెల్లూరు నగరంలో నెల్లూరు రంగనాయకుల పేట లో ఇఫ్తార్ విందు కార్యక్రమానికి వైఎస్ఆర్సిపి నెల్లూరు సిటీ ఇన్ చార్జ్ / ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి హాజరయ్యారుఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలతో కలిసి పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ప్రత్యేక ప్రార్థనలు జరిపారు అనంతరం 52 డివిజన్ ఇన్ చార్జ్ మహబూబ్ బాషా నివాసంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పాల్గొని ఇఫ్తార్ విందును స్వీకరించారు ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసి చైర్మన్ పెర్నెటి కోటేశ్వర రెడ్డి, డివిజన్ కోఆర్డినేటర్ కందుకూరు రమేష్, ముస్లిం మత పెద్దలు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు భద్రత కల్పించాలి

## అసెంబ్లీలో ఎమ్మెల్యే కూనంనేని వాయిదా తీర్మానం



పల్నాడుజ్యోతి : (కొత్తగూడెం)మార్చి 24, రాష్ట్రంలో పనిచేసే జర్నలిస్టులు అందరికీ న్యాయం జరగాలని ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలని వారికి ఇంటి స్థలంతో పాటు వైద్య సదుపాయం కల్పించాలని సంక్షేమ పథకం చర్యలు చేపట్టాలని చర్చించేందుకు సోమవారం ప్రారంభమైన అసెంబ్లీలో కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు వాయిదా తీర్మానం ప్రవేశపెట్టారు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పని చేస్తున్న జర్నలిస్టుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించాలనికోరారు

# సిద్ధాంతం గోదావరిలో పడి వ్యక్తి మృతి



పలనాడు జ్యోతి: పశ్చిమగోదావరి జిల్లా: పెనుగొండ: మార్చి 24: పెనుగొండ మండలం రామన్న పాలెంనకు చెందిన బాలిశెట్టి సురేష్ బాబు (37)కి పాత ఇనుము కొనే వ్యాపారం చేస్తున్నాడు. కాగా సోమవారం ఉదయం సిద్ధాంతం వైపు బహిర్భూమికి వెళ్లి నీటిలో దిగి ప్రమాదవశాత్తు మునిగిపోగా జాలర్ల సహాయంతో వెతికారు. అప్పటికే అతడు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. బాలిశెట్టి సురేష్ బాబుకి భార్య కుమార్తె కుమారుడుకలరు. ఘటనపై ఎస్సై గంగాధర్ రావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ఎమ్మెల్యే పితానికి అభినందనలు తెలిపిన జనసేన నాయకులు



పలనాటి జ్యోతి: పశ్చిమగోదావరి జిల్లా: పెనుగొండ: మార్చి 24: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ హక్కుల కమిటీ చైర్మన్ గా ఇటీవల నియమితులైన రాష్ట్ర మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే పితాని సత్యనారాయణను కొమ్ముచిక్కాలలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి పెనుగొండకు చెందిన ఆర్యవైశ్య ఫ్రెండ్స్ సర్కిల్, జనసేన పార్టీ నాయకులు అభినందనలుతెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య ఫ్రెండ్స్ సర్కిల్ సభ్యులు, జనసేనపార్టీ రాష్ట్రస్థాయి నాయకులు, మండల నాయకులు పాల్గొన్నారు.

# పట్టణ సమస్యల మీద పాడాలో సిపిఐ ఫిర్యాదు



పిఠాపురం పలనాడు జ్యోతి మార్చ్ 24: పిఠాపురం సిపిఐ కమిటీ కాకినాడ జిల్లా పిఠాపురం,, పట్టణంలో వివిధ సమస్యల మీద సోమవారం ప్రజా పిర్యాదు వేదిక పాడా కార్యాలయంలో పీడీ చైత్ర వర్షిని ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఠాపురం పట్టణ సమస్యల మీద అధికారులకి అర్జీ ఇవ్వడం జరిగింది అనంతరం సిపిఐ నాయకులు సాకా రామకృష్ణ మీడియాతో మాట్లాడుతూ పట్టణంలో ప్రధానంగా డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపడాలని చిన్నపాటి వర్షానికే ట్రైన్లు నీరు రోడ్డు మీదకు వచ్చి రోడ్లు కాస్త చెరువులుగా మారుతున్నాయని దీనికి కారణం పట్టణ పరిధి అవటర్ లైన్లు కబ్జాలు గురై అక్రమ దారులు లేవౌటు చేసుకోవడం జరిగిందని అందువలనే పట్నంలో మురికి నీరు పోవడానికి మార్గం లేకుండా పోతుందన్నారు, మున్సిపల్ కార్యాలయం ఎదురుగా చెరుకుల కాలువ సుమారుగా 300 మీటర్లు ఆ క్రమాన్ని గురైందని ఆక్రమాల్ని అడ్డుకోవాలని డిమాండ్ చేశారు అదేవిధంగా పిఠాపురం మిరపకాయలు వీధిలో మేదర కులస్తులను కొంతమంది అక్రమాదారులు వారిని అక్కడనుండి తొలగించే ప్రయత్నం చేస్తున్నారని ఆ విషయంపై అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు కార్యక్రమంలో బళ్ళా సురేష్,పిల్లి నాగమణి, పిల్లి అనిత శ్రీను తదితరులు పాల్గొన్నారు

# నాలుగు వరుసల రోడ్డు ఏర్పాటుకు కృషి చేస్తా: నాదెండ్ల



తెనాలి( పల్నాడు జ్యోతి ) మార్చి 24, నారాకోడూరు-తెనాలి-మంగళగిరి నాలుగు వరసల రోడ్డు ఏర్పాటుకు కృషి చేస్తానని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలియజేశారు. సోమవారం తెనాలి బుర్రిపాలెం రోడ్డులో జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి మనోహర్ మీడియాతో మాట్లాడారు. అభివృద్ధి చెందిన పట్టణాలకు దీటుగా తెనాలిని తీర్చిదిద్దుతామని చెప్పారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్యలు తొలగించేందుకు రోడ్ల విస్తరణ కార్య క్రమం చేపట్టామన్నారు. తెనాలి పురపాలక సంఘం ఆధ్వర్యంలో నూతనంగా కొనుగోలు చేసిన రెండు ట్రాక్టర్లు, ఒక జేసీబీ, మూడు కంపాక్టర్లను మంత్రి నాదెండ్ల మనోహర్ సోమవారం ప్రారంభించారు. శివాజీ చౌక్ వద్ద జరిగిన కార్యక్రమంలో అధికారులతో కలిసి పాల్గొన్న మంత్రి వాటిని ప్రారంభించి జేసీబీ నడిపారు. తెనాలి పట్టణ పరిశుభ్రత కోసం 15వ ఆర్థిక సంఘం నిధులతో కొనుగోలు చేసిన నూతన వాహనాలను సక్రమంగా వినియోగించాలని అధికారులకు మంత్రి మనోహర్ సూచించారు.

# ఎమ్మెల్యేగా సత్యానందరావు గెలుపుకు శ్రీశైలం పాదయాత్ర

ఆలమూరు (కోనసీమ) :పలనాడు జ్యోతి: కొత్తపేట ఎమ్మెల్యేగా బండారు సత్యానందరావు గెలిస్తే శ్రీశైలం పాదయాత్ర చేస్తామని మొక్కుకున్నట్లు మండలానికి చెందిన పలువురు నేతలు తెలిపారు. ఈ మేరకు ఆత్మకూరు నుండి అడ్డదారి నల్లమల అడవుల ద్వారా సుమారు 60 కిలోమీటర్ల మేర పాదయాత్ర చేసి శ్రీశైలం చేరుకుని భ్రమరాంబ మల్లికార్జున స్వామి దర్శనం చేసుకున్నట్లు బడుగువానిలంకకు చెందిన టిడిపి సీనియర్ నేత దూలం రాంబాబు స్థానిక విలేకరులకు సోమవారం తెలిపారు. ఆ స్వామి కరుణ కటాక్షాలు నియోజకవర్గ ప్రజలు అందరి మీద ఉండాలని ఎమ్మెల్యే బండారు ఆకాంక్ష నేరవేరాలని కోరుకున్నట్లు నేత రాంబాబు తెలిపారు. ఆయన వెంట వివిధ గ్రామాలకు చెందిన పలువురు నేతలు ఉన్నారు.

# నాయకులు కలిసికట్టుగా ముందుకు సాగాలి



బుచ్చిరెడ్డిపాలెం (పలనాడు జ్యోతి )మార్చి 24 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గం బుచ్చిరెడ్డిపాలెం మండలం బుచ్చిరెడ్డిపాలెం వైసీపీ క్లోజ్ వైసీపీ నుంచి టీడీపీలో చేరిన పలువురు నేతలు అవినీతి పాలన నుంచి విముక్తి పొంది తొమ్మిది నెలలలైంది అభివృద్ధి, సంక్షేమమే తెలుగుదేశం అజెండా పాత కొత్త నాయకుల మధ్య సమన్వయం అవసరం బుచ్చి పట్టణంలో టిడిపిలో చేరికల సందర్భంగా వేమిరెడ్డి దంపతులు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరూ సమన్వయంతో ముందుకు సాగాలని ఆయన సూచించారు. ఆదివారం బుచ్చిరెడ్డిపాళెం పట్టణంలోని మొమలా ఫంక్షన్ హాల్ లో ఎంపి శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి సమక్షంలో వైసిపి నుంచి పలువురు నాయకులు టిడిపిలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎంపీ వేమిరెడ్డి పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరినవారిలో వైసిపి టౌన్ కన్వీనర్ టంగుటూరు. మల్లారెడ్డి, 9వ వార్డు కౌన్సిలర్ యరటపల్లి. శివకుమార్ రెడ్డి, 10 వ వార్డు కౌన్సిలర్ బెలూం మల్లారెడ్డి, 19 వ వార్డు కౌన్సిలర్ కోటంరెడ్డి లలితా రెడ్డి, వైసిపి మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యులు షేక్. దస్తగిరి, బుచ్చి టౌన్ నాయకులు కోటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, చెన్నారెడ్డి శ్రీనివాసులు రెడ్డి, కంటా నరసింహులు, వారి అనుచరగణం, ఇతర నాయకులు, కార్యకర్తలు ఉన్నారు. ఈ సందర్భంగా ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆధ్వర్యంలో ఈ రాష్ట్రం అభివృద్ధి చెందుతోందన్నారు. కూటమి పాలన చూసి తెలుగుదేశం పార్టీలో చేరుతున్నవారికి అభినందనలు తెలియజేశారు. ఓట్లేసిన ప్రజల కోసం, వాళ్ల ప్రాంతాలను అభివృద్ధి చేసుకునేందుకు తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారని ఆయన అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ - 6 పథకాలను అమలు చేస్తున్నారని చెప్పారు. టీడీపీలోకి చేరిన ప్రతీ ఒక్కరికీ సముచిత స్థానం కల్పిస్తామని, పార్టీలో చేరిన వారు.. పాత నాయకులు, కొత్త నాయకులు కలిసి ఆయా ప్రాంతాలను అభివృద్ధి చేసుకోవాలని కోరారు. ఎమ్మెల్యే శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ.. వైసీపీ నాయకులు కూటమి పాలనలో అభివృద్ధి చూసి ఓర్వలేక విమర్శలకు పాల్పడుతున్నారన్నారు. గతంలో కోవూరు నియోజకవర్గంలో జరిగిన అవినీతి, అక్రమాల గురించి కోవూరు ప్రజలకు బాగా తెలుసన్నారు. వివక్షకు తావు లేని విధంగా సాగుతున్న చంద్రబాబు గారి పాలనలో అన్యాయాలు లేవని, అక్రమ కేసుల భయం అంతకన్నా లేదన్నారు. వైసిపి హయాంలో స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులను కీలు బొమ్మలుగా మార్చేశారన్నారు. వేదికపై వున్న బుచ్చి మున్సిపల్ ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ గారిని ను చూపిస్తూ గత ప్రభుత్వ హయాంలో ఛైర్ పర్సన్ హెూదాలో ఏనాడు తాను సీట్లో కూర్చోలేని పరిస్థితి ఉండేదన్నారు. తన ఎన్నికల నాటి నినాదమైన అవినీతి రహిత కోవూరు వివాద రహిత కోవూరుకు కట్టుబడి ఉన్నానన్నారు. కోవూరు నియోజకవర్గంలో అవినీతికి తావు లేని పాలన సాగుతుందని అవినీతి అంటూ వుంటే అది ఓ వర్గం పత్రికల సృష్టేనన్నారు. తాము చేస్తున్న ప్రజాహిత కార్యక్రమాలు చూసి ఓర్వలేక తనపై తమ పార్టీ నాయకులపై అసత్య ప్రచారాలకు పాల్పడుతున్నారని వైసిపి నాయకులపై నిప్పులు చెరిగారు. పాత కొత్త నాయకులు సమన్వయంతో పని చేయాలని టిడిపి నాయకులకు హితోపదేశం చేశారు. ప్రభుత్వం వారానికోసారి గ్రీవెన్స్ నిర్వహిస్తే తాను రాజకీయాలలో వచ్చినప్పటి నుంచి తన యింటి వద్ద ఉదయం తొమ్మిది నుంచి రాత్రి తొమ్మిది వరకు ప్రతి రోజు వివిధ సమస్యలపై వచ్చే ప్రజలతో నిత్యం గ్రీవెన్స్ లానే ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బుచ్చి మున్సిపల్ చైర్ పర్సన్ మోర్ల సుప్రజ, టిడిపి అర్బన్, రూరల్ మండల అధ్యక్షులు బత్తుల హరికృష్ణ, ఎంవి శేషయ్య, టిడిపి సీనియర్ నాయకులు యర్రంరెడ్డి గోవర్ధన్ రెడ్డి, ఏటూరి శివరామక్రిష్ణా రెడ్డి, విజం రామానాయుడు, చేనేత కార్పొరేషన్ డైరక్టర్ తాళ్ల స్వామి, కోడూరు కమలాకర్ రెడ్డి, బెజవాడ వంశీ కృష్ణా రెడ్డి, దువ్వూరు కళ్యాణ్ రెడ్లతో పాటు బుచ్చి పట్టణ కౌన్సిలర్లు రాచూరి సత్యం, కత్తి నాగరాజు, కళ్యాణ్, వైష్ణవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ జాతీయ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం.

## లక్ష్మీపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా.గౌతమి.




ఎటపాక,మార్చి 24, (పలనాడు జ్యోతి): అల్లూరి జిల్లా,మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ జాతీయ క్షయ నివారణ దినోత్సవం సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ గౌతమి ఆధ్వర్యంలో సోమవారం ర్యాలీ, అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ గౌతమి మాట్లాడుతూ క్షయ వ్యాధి నివారణ సామాజిక బాధ్యత, వ్యాధి నివారణలో అందరూ ప్రతేక శ్రద్ధ వహించాలని తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ర్యాలీలో భాగంగా టిబిని అంతం చేద్దాం టీబీని నివారిద్దాం, టిబిని సమాజం నుంచి తరిమేద్దాం అంటూ నినాదాలు చేసారు. మద్యపానం, ధూమపానానికి దూరంగా ఉండాలని,క్షయ ఒక అంటూ వ్యాధి,ఈ వ్యాధిగ్రస్తులు దగ్గినప్పుడు లేదా తుమ్మినప్పుడు సూక్ష్మ క్రిములు తుంపర్ల ద్వారా గాలిలో కలిసి వ్యాధిని ఆరోగ్యవంతులకు వ్యాపింప చేస్తాయి. ఒక టీబీ వ్యాధిగ్రస్తుడు చికిత్స తీసుకోకుంటే తన వ్యాధిని సంవత్సర కాలంలో ఎక్కువ మందికి వ్యాపింప చేయగలరని గర్భిణి మహిళలు మరియు పిల్ల తల్లులకు తొందరగా సంక్రమించే అవకాశం ఉన్నదని,రెండు వారాలకు మించి దగ్గు ఉండటంవల్ల దగ్గినప్పుడు తెమడ పడడం దానితోపాటు రక్తము పడడం,రాత్రిపూట జ్వరం రావడం, చాతిలో నొప్పి రావడం, బరువు తగ్గడం,ఆకలి మందగించడం మొదలైన లక్షణాలు ఉన్నచో క్షయ వ్యాధినిగా అనుమానించి, దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కానీ ఏదైనా ప్రభుత్వ ఆసుపత్రిలో గాని అనుమానితిని కఫం, పరీక్ష, ఎక్స్రే పరీక్షల ద్వారా వ్యాధిని నిర్ధారించవచ్చని,ఉచితంగా మందులను ప్రొవైడర్స్ ద్వారా రోగులకు అందజేస్తామని,ఈ వ్యాధి నివారణకు చికిత్స ఆరు నెలల పాటు క్రమం తప్పకుండా వాడవలసి ఉంటుందని, అలా వాడిన వారికి ఈ వ్యాధి పూర్తిగా నయమవుతుందని సరిగ్గా మందులు వాడకపోవడం వల్లన గాని,వ్యాధి ముదిరిన వారికి, లేదా ఒకసారి తగ్గి మళ్ళీ వ్యాధి తిరగబెట్టిన వారికి చికిత్స వాడవలసి ఉంటుందని ఈ చికిత్సను ఆరు నెలల నుంచి 18 నెలల వరకు వాడాలని, ఈ చికిత్స కొరకు ప్రభుత్వం ఒక్కొక్కరికి సుమారు రెండు లక్షల రూపాయల వరకు ఖర్చు పెడుతుందని, క్షయ వ్యాధిగ్రస్తులకు పరీక్షలు, మరియు మందులు అన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా లభిస్తాయని, క్షయ రోగి మందులు వాడు సమయములోని-క్షయ్ పోషణ యువజన ద్వారా ప్రతినెల 500 రూపాయలు డిబిటి ద్వారా నేరుగా వారి బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరుగుతుందని, క్షయ వ్యాధిగ్రస్తులకు ప్రధానమంత్రి టీబీ ముక్తభారత్ అభియాన్ ని-క్షయ్ మిత్ర (దాత)లు సహకారముతో అదనపు పౌష్టికాహారణ అందజేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపి హెచ్ ఈఓ, సూపర్వైజర్ స్టాప్ నర్సులు, ఏఎన్ఎంలు ల్యాబ్ టెక్నీషియన్, ఫార్మసిస్ట్,ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపిన దామరమడుగు వాసులు



బుచ్చిరెడ్డిపాలెం (పలనాడు జ్యోతి )మార్చి 23 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గం బుచ్చిరెడ్డిపాలెం మండలం దామరమడుగు గ్రామంలోని ఆర్ ఆర్ నగర్, గుంటకట్ట ప్రాంతానికి చెందిన 100 మందికి పైగా ముస్లిం మహిళలు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కి కృతజ్ఞతలు తెలియచేసారు. ఆర్ ఆర్ నగర్, గుంటకట్ట ప్రాంతానికి చెందిన దాదాపు 700 మంది రేషన్ కార్డులు కలిగి వున్నా అలాట్మెంట్ లేదన్న కారణంగా గత మూడేళ్ళుగా రేషన్ బియ్యానికి నోచుకోలేదు. అర్హులైన తమకు బియ్యం తదితర నిత్యావసరాలు అందివ్వాలని అధికారులు, ప్రజా ప్రతినిధుల చుట్టూ తిరిగినా సమస్య పరిష్కారం కాకపోగా అలాట్మెంట్ లేదన్నసమాధానమే వచ్చేది. విసిగి వేశారని ఆర్ ఆర్ నగర్, గుంటకట్ట వాసులు స్థానిక నాయకులు జగదీష్ ద్వారా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ని సంప్రదించారు. ఎమ్మెల్యే ఆదేశాలతో రంగంలోనికి దిగిన అధికారులు మూడేళుగా ప్రభుత్వ చౌక ధరల దుకాణాల ద్వారా నిత్యావసరాలు నోచుకోని దాదాపు 700 మందికి బియ్యం సరఫరాకు చర్యలు తీసుకున్నారు. దామరమడుగు టిడిపి నాయకులు జగదీష్ ఆధ్వర్యంలో తమ సమస్యను పరిష్కరం చూపించిన దామరమడుగు ఆర్ ఆర్ నగర్, గుంటకట్ట ప్రాంత వాసులు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి కి కృతజ్ఞతలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు జెట్టి రాజగోపాల్ రెడ్డి, బెజవాడ వంశీ కృష్ణా రెడ్డి, కెవి శేషయ్య, మైనారిటీ నాయకులు రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

RNI. No. APTEL/2023/86199
పలనాడు జ్యోతి
తెలుగు దినపత్రిక
మంగళవారం.25.03.2025

# మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపిన ఎమ్మెల్యే



కావలి పలనాడు జ్యోతి కావలి రూరల్ మండలం గౌరవరం కు చెందిన తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుడు కూనం వాసుదేవరెడ్డి మృతి చెందిన విషయం తెలుసుకున్న కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి సోమవారం గౌరవరంలోని వారి నివాసానికి చేరుకొని వాసుదేవరెడ్డి భౌతిక ఖాయాన్ని దర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.: కావలి రూరల్ మండలం సిరిపురం కు చెందిన టీడీపీ నాయకులు గంటా మల్లిఖార్జున సోదరుడు గంటా కోటేశ్వరరావు మృతి చెందిన విషయం తెలుసుకున్న కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి సోమవారం సిరిపురం లోని వారి నివాసానికి చేరుకొని కోటేశ్వరరావు భౌతిక ఖాయాన్ని దర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# అమరావతిలో 1.5 కిలో గంజాయి పట్టివేత



అమరావతి పలనాడు జ్యోతి అమరావతి మండల కేంద్రంలోని జాజిబాబు పాత కోళ్ల ఫారం సమీపంలో గంజాయి విక్రయిస్తున్నారని సమాచారంతో పోలీసులు దాడులు నిర్వహించారు. ఐదుగురు గుర్తుతెలియని వ్యక్తులు పోలీసులు రాకతో గంజాయిని వదిలి పారిపోయారు. తారక నరసింహ చౌదరి గుంటూరు రోడ్ లోని ఆర్చి వద్ద ఉన్నాడనే సమాచారం మేరకు అచ్చయ్య తన సిబ్బందితో కలిసి వెళ్లి పట్టుకున్నారు. మరో నలుగురు ముద్దాయిలు పరారీలో ఉన్నట్లు తెలిపారు. పారిపోయిన వారికోసం ప్రత్యేక గాలింపు చర్యలు చేపట్టామని త్వరలో అరెస్టు చేసి కోర్టుకు హాజరు ప్రస్తామని సీఐ తెలిపారు.

# శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో ఎమ్మెల్యే గాంధీ ప్రత్యేక పూజలు



శేరిలింగంపల్లి 24మార్చ్ (మన నేటి తెలంగాణ) చందానగర్ డివిజన్ పరిధిలోని గంగారాంలో గల శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో నిర్వహించిన శ్రీ గంగారాం మల్లన్న స్వామి వారి కల్యాణ మహోత్సవం కార్యక్రమంలో ఎమ్మెల్యే గాంధీ,సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు నాగరాజు, ఓ.వెంకటేష్ ,రాజశేఖర్ రెడ్డి, నరేందర్ బల్లా, సత్తయ్య, రాజు, శ్రావణ్, మల్లేష్, మహేష్, సాయి కిషోర్, శివ, కంది రాము ఆలయ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి అనుసూచిత్ జాతి అభ్యుదయ యోజన పథకం ఎస్సీ మహిళలకు చెక్కుల పంపిణీ..




మలికిపురం పలనాడు జ్యోతి, మార్చ్ 24: అంబేద్కర్ కోనసీమ జిల్లా, మలికిపురం మండలం విశ్వేశ్వరాయపురం శాసన సభ్యులు వారి క్యాంపు కార్యాలయం వద్ద రాజోలు నియోజకవర్గంలో పిఎమ్ఏజెఏవై పథకం ద్వారా 13 మంది ఎస్సీ డ్వాక్రా మహిళలకు ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్ కులాల సహకార ఆర్థిక సంస్థ ద్వారా మంజూరైన రాయితీతో కూడిన చెక్కులను శాసన సభ్యులు దేవ వరప్రసాద్ వారి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందచేశారు. శాసనసభ్యులు మాట్లాడుతూ మహిళలకు స్వయం ఉపాధి కావాలని వాళ్ల కాళ్ల మీద వాళ్ళు నిలబడే విధంగా కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని తెలియజేశారు. ప్రతి మహిళ ఆర్థికంగా సామాజికంగా ముందుండాలని దానికి తగిన విధంగా రాజోలు నియోజకవర్గం లో మహిళల ఉపాధి కొరకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, డ్వాక్రా ఉద్యోగులు, వీర మహిళలు, తెలుగు మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# అమృత్ స్కీమ్ అమలు పై రాజ్యసభలో 24.03.2025 వ తేదీన ప్రశ్నించిన బీద మస్తాన్ రావు యాదవ్




కావలి (పలనాడు జ్యోతి ) మార్చి 24 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గం గృహనిర్మాణ మరియు పట్టణ వ్యవహారాల మంత్రి మనోహర్ లాల్ సమాధానమిస్తూ: అటల్ మిషన్ ఫర్ రిజువనేషన్ అండ్ అర్బన్ ట్రాన్స్ఫర్మేషన్ (అమృత్ ) 25 జూన్ 2015న ప్రారంభించబడింది అని, ఎంపిక చేయబడిన 500 నగరాలు (15 విలీన నగరాలు సహా 485 నగరాలు) మరియు దేశవ్యాప్తంగా ఉన్న పట్టణాలలో నీటి సరఫరాబీ మురుగునీటి పారుదల మరియు సెప్టేజ్ నిర్వహణబీ తుఫాను నీటి పారుదలబీ పచ్చని ప్రదేశాలు మరియు ఉద్యానవనాలు రాష్ట్ర / కేంద్రపాలిత ప్రాంతాలు ( యు టి లు) నివేదించిన ప్రకారం, ఆమోదించబడిన ప్రణాళికల ప్రకారం చేపట్టడం జరిగినదని తెలియజేశారు. అమృత్ కింద, ఆంధ్రప్రదేశ్‌లోని ప్రాజెక్టులకు ?1,056.62 కోట్ల కేంద్ర సహాయం ( సి ఎ ) కి గాను ఇప్పటివరకు ?1,049.89 కోట్లు విడుదల చేయబడ్డాయి. విడుదల చేసిన మొత్తం సి ఏ లో, గత మూడు సంవత్సరాలలో ప్రాజెక్టులకు ?183.5 కోట్లు విడుదల చేయబడ్డాయి అని పేర్కొన్నారు. అదేవిధంగా, అమృత్ కింద నెల్లూరు జిల్లాలో ఇదివరకే 9 పనులు 64.88 కోట్లతో పూర్తి కాబడినవని, రెండు డ్రైనేజీ ప్రాజెక్టులు మరియు రెండు మురుగునీటి పారుదల/సెప్టేజ్ నిర్వహణ ప్రాజెక్టులు 138.49 కోట్లతో నెల్లూరు జిల్లాలో ప్రస్తుతం జరుగుచున్నాయని, రాష్ట్ర ప్రభుత్వం తెలియజేసిన విధంగా వాటిని సెప్టెంబర్ / డిసెంబర్, 2025 నాటికి పూర్తి చేస్తామని తెలియజేసినారు.

# సారా నిర్మూలన అవగాహన, సారా రహిత ఆంధ్ర ప్రదేశ్




అమలాపురం పలనాడు జ్యోతి మార్చి 24 :సారా రహిత ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా నవోదయం 2.0 నిమిత్తం అంబాజీపేట మండలం గంగలకుర్రు గ్రామములో నాటుసారా తయారు చేయుట వలన అమ్ముట,త్రాగుట వలన కలిగే నష్టాలను వివరిస్తూ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిపార్ట్మెంట్ అమలాపురం వారు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. సదరు కార్యక్రమంలో ఆ గ్రామ పెద్దలు, యువత రెవెన్యూ సిబ్బంది, గంగాలకుర్రు గ్రామ స్కూల్ సిబ్బంది, అమలాపురం ప్రొబిషన్ అండ్ ఎక్సైజ్ ఇనస్పెక్టర్ వి.టి వివి సత్యనారాయణ, ప్రొహిబిషన్ ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ అయినా పి బాలాజీ, సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# ఆక్వా రైతుల సమస్యలు పరిష్కరించాలి



అమలాపురం పలనాడు జ్యోతి మార్చి 24 :ప్రభుత్వం అక్రమ విద్యుత్ వసూళ్లను వెంటనే ఆపాలని , ఆక్వా రైతులకు నాణ్యమైన విద్యుత్ను అందించాలని రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్, అల్లవరం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు దెందుకూరి సత్తిబాబు రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.... డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో సోమవారం ఆక్వా రైతులు నిరసన ర్యాలీ చేపట్టారు... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆక్వా ఎక్స్పోర్టర్స్ నియంతృత్వ ధోరణి నశించాలని, రొయ్యలకు మద్దతు ధర కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు...అలాగే రొయ్యల మేత తయారీకి వాడే ముడు సరుకుల రేట్లు తగ్గినప్పటికీ రొయ్యల మేతల ధరలు తగ్గించలేదని వాపోయారు...తక్కువ లోడు విద్యుత్తు వల్ల ఆక్వా రంగం నష్టాలకు విద్యుత్ శాఖ కారణంగా నిలుస్తుందన్నారు... తక్షణమే నాణ్యమైన విద్యుత్ను అందించాలని ఆయన డిమాండ్ చేశారు... ముందుగా అమలాపురం పట్టణం క్షత్రియ కళ్యాణమండపం లో జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆక్వా రైతులు సోమవారం సమావేశమైన అనంతరం జిల్లా కలెక్టర్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించి ఆక్వా రైతుల సమస్యలపై జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ కు వినతిపత్రం అందించారు... ఈ కార్యక్రమంలో ఆక్వా రైతులు యాళ్ళ వెంకటానందం, త్సవటపల్లి నాగభూషణం, వేగిరాజు వెంకటరాజు.రుద్రరాజు నాని రాజు,త్సవటపల్లి శ్రీను. గుమ్మల్ల సురేష్. సత్తి శ్రీను తదితరులు పాల్గొన్నారు

# 4,5 రోజులకు ఒకసారే నీరు

కడప అర్బన్ : నగరంలో రైతు బజారు, బుగ్గ వంక ప్రాంతంలో సిపిఎం నాయకులు సోమవారం ప్రజా చైతన్య యాత్ర 23వ డివిజన్ నాగరాజు పేటలో నిర్వహించారు. స్థానికుల నుంచి సమస్యల వెల్లువ సిపిఎం దృష్టికి వస్తున్నాయి. బుగ్గ వంక ప్రహరీ వెంబడి రోడ్డు సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. వేసవిలో 4, 5 రోజులకు ఒకసారి నీరు వస్తున్నాయని చెప్పారు. విద్యుత్తు లైట్లు వెలగకపోవడంతో రాత్రులు విష సర్పాల బారిన పడుతున్నామని తెలిపారు. రేషన్ కార్డ్ లో పేర్లు ఉన్న వారందరూ వేలిముద్ర వేయాలని ప్రభుత్వం చెప్తుందని సమయాన్ని పెంచేల కృషి చేయాలని సిపిఎం నాయకులను కోరారు.

# వర్గీకరణ రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం



అమలాపురం పలనాడు జ్యోతి మార్చి 24: డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో వర్గీకరణకు వ్యతిరేకంగా క్యాబినెట్ ఏకపక్ష నిర్ణయం న్యాయపరమైనది కాదని వ్యతిరేకంగా నినాదాలు చేసి జిల్లా కలెక్టర్ వారికి మెమోరండం ఇవ్వడం జరిగింది. రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా దేశ ప్రజల మధ్య విభజన రేఖలు సృష్టించి తిరిగి కుల భారతాన్ని నిర్మించాలనే మనువాదుల కుట్రలో భాగమే వర్గీకరణ అని బహుజన్ సమాజ్ పార్టీ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రధాన కార్యదర్శి బూసి జాన్ మోషే అన్నారు.రిజర్వేషన్ల వర్గీకరణ వల్ల ఎస్సీ సామాజిక వర్గాలకు నష్టమే తప్ప ఏ విధమైన ప్రయోజనము లేదని, ఫలానా సామాజిక వర్గం అయినందువల్లే రిజర్వేషన్లు ఫలాలు అందుకున్నారని గాని, అందుకోలేకపోయారని గాని వ్యాఖ్యానించడం “ప్రతి మనిషికీ ఒకే విలువ, అందరికీ సమాన అవకాశాలు, సామర్థ్యం ఏ ఒక్క సామాజిక వర్గం సోత్తో కాదు “ అనే రాజ్యాంగ మౌలిక సూత్రానికి విరుద్ధం అని అన్నారు. రిజర్వేషన్ ఫలాలు అందుకునే సామర్థ్యాన్ని వర్గీకరణ ఏ విధంగా పెంచగలదో వర్గీకరణ వాదులు తెలపాలన్నారు. 15% రిజర్వేషన్ కు పోటీపడే హక్కు కలిగిన అభ్యర్థులను 6% లేక 7% మరికొంతమందిని ఇంకా తక్కువ శాతానికి పరిమితం చేయడం ఎస్సీలను మోసం చేయడమేనని ఆయన అభిప్రాయపడ్డారు. జిల్లా ఇంచార్జ్ కాశీ లక్ష్మీ భవాని మాట్లాడుతూ రిజర్వేషన్లు పేదరిక నిర్మూలనా పథకాలు కాదని గుర్తుంచుకోవాలని, 75 సంవత్సరాలుగా ఎస్సీల సామాజిక, ఆర్థిక స్థితులను మెరుగుపరచడంలో విఫలమైన ప్రభుత్వాలు వాటిని కప్పిపుచ్చుకోవడానికి ఎస్సీల మధ్య విద్వేషాలు రగులుస్తున్నారని మండిపడ్డారు.జిల్లా ఉపాధ్యక్షులు వాకపల్లి భీమారావు మాట్లాడుతూ వర్గీకరణ పై గళం విప్పని ఎస్సీ రిజర్వుడ్ ప్రజాప్రతినిధులకు తగిన గుణపాఠం చెప్పే రోజులు దగ్గరలో ఉన్నాయని,ఆ దిశగా ప్రజలను చైతన్య పరుస్తామని ఆయన అన్నారు. ఒక సామాజిక వర్గం అవకాశాలను మరొక సామాజిక వర్గం దోచుకునే వెసులుబాటు ఉందని,ఈ ప్రభుత్వాలు విశ్వసిస్తే ఆ లెక్కలు తేల్చాలని, అట్లు దోచుకోకుండా వర్గీకరణ ఏవిదంగా అడ్డుకట్ట వేస్తుందో వివరించాలని ఆయన అన్నారు. సమగ్ర అధ్యయనం లేకుండా,ఏకసభ్య కమిషన్ ఏకపక్ష నిర్ణయాలతో వర్గీకరణ చేయడం తాజా సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు కూడా విరుద్ధమని ఆయన అభిప్రాయపడ్డారు.

పరిపాలన,దేశ సంపద కొద్ది మంది చేతిలోనే కేంద్రీకృతమై ఉందని మెజారిటీ ప్రజలు గుర్తించకుంరిజర్వేషన్ల వర్గీకరణ వల్ల ఎస్సీ సామాజిక వర్గాలకు నష్టమే తప్ప ఏ విధమైన ప్రయోజనము లేదని, ఫలానా సామాజిక వర్గం అయినందువల్లే రిజర్వేషన్లు ఫలాలు అందుకున్నారని గాని, అందుకోలేకపోయారని గాని వ్యాఖ్యానించడం “ప్రతి మనిషికీ ఒకే విలువ, అందరికీ సమాన అవకాశాలు, సామర్థ్యం ఏ ఒక్క సామాజిక వర్గం సోత్తో కాదు “ అనే రాజ్యాంగ మౌలిక సూత్రానికి విరుద్ధంఅని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి కోలా త్రిమూర్తులు, పొలమూరి మోహన్ బాబు,పెండెం శ్రీను, జె.ఎస్.డి.రాజు,తాడి రాంబాబు,ములపర్తి చందు,కుసుమ సత్యనారాయణ,ఆకుమర్తి భూషణం కోశాధికారి జానిపెల్లి నాని,గుర్రపు కొత్తియ్య,మోకా శ్రీనుబాబు,పట్నాల సత్యనారాయణ,నల్లి రాజ్ కుమార్,గెల్లా రాజేంద్రప్రసాద్,వజ్రపు శరత్, వడ్డీ శ్యాం ప్రసాద్,బండి మరీదేస్,కమిడి శ్రీను కన్వీనర్, నందిక క్రాంతి కుమార్ ,కాశి నరసింహమూర్తి, వాకపల్లి హరీష్ కుమార్,కూరాటి చంద్ర రావు, తాడి బాబ్జి
కొంబత్తుల గోవిందరాజు,
కొంబత్తుల రవి, నామడి ఈశ్వర్ భగవాన్,
తాడి రమేష్,పోతుల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరాయకొండ వైసీపీ పార్టీ కార్యకర్తల 50 లక్షల రూపాయల నిధి ఏమైనట్లు.

సింగరాయకొండ (పలనాడు జ్యోతి) మార్చి 24. ప్రకాశం జిల్లా సింగరాయకొండ మండల పరిధిలోని సోమరాజు పల్లి గ్రామపంచాయతీ పరిధిలో జగనన్న లేఅవుట్ ఇళ్ల స్థలాల లెవెలింగ్ విషయంలో అప్పట్లో ఎన్ ఆర్ జి ఎస్ క్రింద రెండు కోట్ల రూపాయల నిధులు మంజూరు అయినాయి అప్పట్లో అయితే అందుకాను సుమారు కోటి యాభై లక్షల రూపాయలు అధికారులకు ప్రజాప్రతినిధులకు మమ అనిపించమన్నారు మరో 50 లక్షల రూపాయల నిధులు మిగిలి ఉన్నప్పటికీ ఆ నిధులు 2021 వ సంవత్సరం జగనన్న లేఔట్ లో భాగంగా ఆ నిధులు అనగా 50 లక్షల రూపాయలు మిగిలి ఉన్నప్పటికీ ఆ నగదును సింగరాయకొండ మండల పరిధిలోని 10 గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఏదైనా ఇబ్బంది వస్తే ఇటు పార్టీ పరంగా అటు ఆర్థికపరంగా ఇబ్బంది కలిగితే నేను స్వయంగా ఆ నిధులు ఖర్చు పెడతానని అప్పట్లో ఈ గ్రామ నివాసి ఒకరు అప్పట్లో ప్రజాప్రతినిధులకు పలువురు ముస్లిం మైనార్టీ నాయకులకు చెప్పినాడని కానీ ఈరోజు వరకు మండల కార్యకర్తలకు సంబంధించిన వైసీపీ పార్టీ తరఫున 50 లక్షల రూపాయల నిధులు ఈరోజుకి సమాధానమే లేదని మైనార్టీ ముస్లిం నాయకులు పలువురు ఆరోపిస్తున్నారు కనీసం సింగరాయకొండ మండలానికి సంబంధించిన మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయము కూడా లేనప్పటికీ ఆ నిధుల్లో భాగముగా మండలానికి సంబంధించిన ఒక పార్టీ కార్యాలయము ఏర్పాటు అనగా రెంటికి తీసుకున్న దాఖలాలు కూడా లేవని కార్యకర్తలు ఆరోపిస్తున్నారు అయితే ఈ మండలానికి సంబంధించిన 10 గ్రామపంచాయతీలలో ఏ ఒక్క వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తకి ఒక్క రూపాయి కూడా తన వద్ద ఉన్న 50 లక్షల రూపాయల నిధుల్లో ఒక్క రూపాయి కూడా పంచిన దాఖలాలు కూడా లేవని పలువురు ముస్లిం మైనార్టీ నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు కనీసం మూలగుంటపాడు గ్రామపంచాయతీకి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు కూడా లేకపోవడం గమన హారం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అన్నీ తానై నేను చూసుకుంటున్న నేనున్నాను అని మండలం మీద పెత్తనం చేసిన నాయకుడు ఇప్పుడు కనీసం సింగరాయకొండ మండలానికి సంబంధించిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం కూడా ఏర్పాటు చేసే విధానములో పూర్తిగా విఫలమైనాడు అంటే ఇట్టే అర్థమవుతుంది తన సొంత గ్రామమైన మూలగుంటపాడులో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలకు నేనున్నాను అని భరోసా కల్పించే ఒక్క నాయకుడిని నియమించకపోవడం గమన హారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కార్యాలయము పూర్తిగా ఇప్పుడు లేదు దాని మీద దృష్టి పెట్టి పార్టీ నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు కనీసం ఒక కార్యాలయాన్ని తీసుకొని అందరికీ అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేయవలసిన మూలగుంటపాడు గ్రామ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు కనీసం సదరు ఆ వ్యక్తికి ఇలాంటి ఆలోచన ఎందుకు రాలేదని కార్యకర్తలు ఆరోపిస్తున్నారు 20201వ సంవత్సరం నుంచి తన వద్ద ఉన్న సింగరాయకొండ మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు సంబంధించిన వైసీపీ పార్టీ తరఫున 50 లక్షల రూపాయల నిధి ఈరోజుకి తన వద్దనే ఉంచుకున్నాడు



అంటే పలు అనుమానాలకు తావిస్తున్నాయి అప్పట్లో చెప్పిన తీపి మాటలు ఇప్పుడు కనుచూపు మీద కూడా కానరాకపోవడంతో కార్యకర్తలు అఖిలం మీద గుగ్గిలం మగుతున్నారుఇటీవల సింగరాయకొండ మండల వైసీపీ పార్టీ కార్యాలయంలో కి వచ్చిన చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కి కూడా పలువురు ముస్లిం మైనార్టీ నాయకులు 50 లక్షల రూపాయల కార్యకర్తల నిధి విషయం గురించి వివరించి చెప్పడం జరిగిందని పలువురు ముస్లిం మైనార్టీ నాయకులు తెలిపారు అయితే వాస్తవానికి తన వద్ద ఉంచుకున్న కార్యకర్తల 50 లక్షల రూపాయల నిధి ప్రస్తుతం ఉన్న కొండపి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త రాష్ట్ర మాజీ మంత్రివర్యులు పిఎసి సభ్యులు డాక్టర్ ఆదిమూలపు సురేష్ ఇక్కడ సమన్వయకర్తగా పనిచేస్తున్నప్పుడు ఆ 50 లక్షల రూపాయల నిధి ఆదిమూలపు సురేష్ కి ఇచ్చి 10 గ్రామ పంచాయతీ నాయకులు కార్యకర్తల సమక్షంలో ఆ నగదును సురేష్ కి ఇచ్చి ఇటు పార్టీ కార్యక్రమాలు తరఫున అటు కార్యకర్తలకి అనరాగా ఉపయోగించుకోవాల్సిందిగా చెప్పాల్సిన సదరు మూలగుంటపాడు వ్యక్తి ఆ నగదును తన వద్దనే 2021 వ సంవత్సరం నుంచి ఈరోజు వరకు తన వద్ద ఉంచుకున్నాడు అంటే ఈ ప్రశ్న కార్యకర్తలు పలు అనుమానాలకు తావిస్తున్నాయని ఆరోపిస్తున్నారు పలువురు ఈ విషయంపై ముస్లిం మైనార్టీ నాయకులు పలువురు అతి త్వరలో రాష్ట్ర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లబోతున్నట్లు పలువురు ముస్లిం మైనార్టీ నాయకులు తెలిపారు ఏది ఏమైనప్పటికీ ఇప్పటికైనా సింగరాయకొండ మండల వైసీపీ పార్టీ కార్యకర్తలకు సంబంధించిన 50 లక్షల రూపాయల నిధులు తన వద్ద నుంచి ఆదిమూలపు సురేష్ కి మండల పార్టీ కార్యకర్తలు నాయకులు అభిమానుల సమక్షంలో ఇవ్వాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది పార్టీ అధికారంలో ఉన్నప్పుడు గతంలో మండలాన్ని శాసించిన నాయకుడు ఇప్పుడు ఆ నగదు తన వద్ద ఉంచుకోవడం ఎంతవరకు సమంజసమని పలువురు ముస్లిం మైనార్టీ నాయకులు చెప్పుకుంటున్నారు పై విషయంపై సింగరాయకొండ మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల 50 లక్షల రూపాయల నిధులు తన వద్ద నుంచి వెంటనే పార్టీ సమన్వయకర్త కొండపి డాక్టర్ ఆదిమూలపు సురేష్ కి ఇవ్వవలసిన బాధ్యత ఎంతైనా ఉంది ఆ నిధులు ఇటు పార్టీ తరఫున అటు కార్యకర్తలకు భరోసా కల్పించే విధంగా అండగా ఉంటాయని పలువురు ముస్లిం మైనార్టీ నాయకులు చెప్పుకుంటున్నారు

# జాబ్ చార్ట్ ప్రకారం పని చేసుకోనివ్వాలి

విశాఖ :పలనాడు జ్యోతి: ఆశా వర్కర్స్ కు జాబ్ చార్ట్ ప్రకారం పని చేసుకోనివ్వాలని, ఎన్ సి డిసి డి సర్వే నుండి ఆశాలను మినహాయించాలని ఎపి ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా గౌరవ అధ్యక్షురాలు పి.మణి డిమాండ్ చేశారు. సోమవారం ఆశా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆశా వర్కర్స్ కు గర్భిణీలు డెలివరీలు బాలింతలు పసిపిల్లల చిన్న పిల్లలకు న్యూ ఇమ్యునైజేషన్ వంటి పనులు చేయడానికి అవకాశం లేకుండా ఎన్సీడీసీడీ సర్వే పేరుతో విపరీతమైన పని భారాన్ని




మోపుతున్నారని ఈ సర్వే కింద రోజుకు 100 నుండి 150 ఐడీలు చేయమంటున్నారని చెప్పారు ఈ కార్యక్రమం నుంచి ఆశాలను మినహాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ఎస్.పద్మ, కార్యదర్శి వి.మేరి పాల్గొన్నారు.

పలనాడు జ్యోతి
తెలుగు దినపత్రిక
మంగళవారం.25.03.2025

# విప్లవం కన్న ఎర్ర సూర్యుడు భగత్ సింగ్- బంజారా భజరంగీ భేరి



ఏలూరు జిల్లా మార్చి 24 పలనాడు జ్యోతి:బంజారా భజరంగీ భేరి ఆధ్వర్యంలో పోలవరం నియోజకవర్గం లోని కృష్ణాపురం గ్రామంలో విప్లవవీరులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల వర్ధంతిని ఆదివారం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సంఘ ప్రధాన కార్యదర్శి భూక్యా వేణు గోపాల్ నాయక్ మాట్లాడుతూ విప్లవం మానవ జాతికి శాశ్వత హక్కు అనీ, స్వాతంత్ర్యం ప్రతి ఒక్కరి జన్మహక్కు అనీ నమ్మి బ్రిటిష్ సామ్రాజ్యవాదాన్ని ఎదిరించి న విప్లవ వీరుడు భగత్ సింగ్ అని బంజారా బజరంగీ భేరి నాయకులు అన్నారు.భరత మాత దాస్య విముక్తికై విప్లవ మార్గంలో పోరాడిన ఎర్ర సూర్యుడు భగత్ సింగ్ అని అన్నారు. ఉరితాడును ముద్దాడి వరమాలగా మెడలో వేసుకుని ఉరి కంభంపై నిదురించిన విప్లవం కన్న ముద్దు బిడ్డ భగత్ సింగ్ అని అన్నారు. ప్రేమకు చిహ్నంగా తాజ్ మహల్ ను గుర్తించి నట్లే, సెట్లేజ్ నది ఒడ్డున ఉన్న భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ దేవ్ ల సమాధి అయిన తేజ్ మహల్ ను దేశభక్తి చిహ్నంగా భారత ప్రభుత్వం గుర్తింపును కలిపించాలని అన్నారు . ఈ కార్యక్రమంలో జరభల రమేష్, భూక్యా రాములు, భూక్యా కృష్ణ, భూక్యా నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి టీ నర్సాపురంమండల అధ్యక్షులుగా దామిశెట్టి




ఏలూరు జిల్లా మార్చి 24పలనాడు జ్యోతి:టీ.నరసాపురం మండలం బీజేపీ ఎన్నికల సమావేశంఈరోజుమక్కినవారి గూడెం లో జరిగింది. ఈ కార్యక్రమం మాజీ అధ్యక్షులు మలేంపాటి హరిబాబు అధ్యక్షతన మండలం ఇంచార్జ్ రాష్ట్ర బీసీ నాయకుడు మోడేపల్లి నాగు మండలం రిటర్నింగ్ అధికారి కొండేపాటి రామకృష్ణ జిల్లా కార్యదర్శి జట్లా రాంబాబు జిల్లా ఎస్టీ మోర్చా అధ్యక్షురాలు కాంచన మాల ఆధ్వర్యంలో నూతన అధ్యక్షులు గా దామిశెట్టి సాయి విశ్వనాథ్ గారిని ఏకగ్రీవం గా ఎన్నుకోవడం జరిగింది. మొదటిగా నలుగురు వీరంకి అయ్యప్ప రాయల మల్లేష్ పాపోలు పూర్ణ శేఖర్ సాయి విశ్వనాథ్ పోటీపడగాఏకపక్షం గా విజయం సాయి విశ్వనాథ్ కి ఇచ్చారు. ఈ కార్యక్రమం లో రామలింగేశ్వరరావు సత్యన్నారాయణ శ్యాం సుందర్ వినయ్ ప్రసాద్ వెంకట్రావు దుర్గాప్రసాద్ నాగార్జున దినేష్ వెంకటేశ్వరరావు సాదు ప్రసాద్ వాసు రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# సిగ్నల్స్ లేనిఏజెన్సీగ్రామాలకలో ఆన్ లైన్ కు బదులు ఆఫ్ లైన్ సదుపాయంకల్పించాలని డిమాండ్ చేస్తున్న వంశి కుంజం






అల్లూరి సీతారామరాజు జిల్లా: పలనాడు జ్యోతి: మార్చి 24,రంపచోడవరం మండలం తామరపల్లి సచివాలయంలో సర్పంచ్ మిర్తివాడ ఆనంద్ రెడ్డి గారి అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు ముందుగా సచివాలయం సిబ్బంది వివిధ రకాల సర్వేలు వివరించారు అనంతరం ముసురుమిల్లి ఎంపీటీసీ సభ్యులు వంశి కుంజం మాట్లాడుతూ మీరు చేసే వివిధ రకాల సర్వేలు పూర్తిగా ఆన్ లైన్ లో ఉన్నాయి మన పంచాయతీ గ్రామలో కొన్ని గ్రామాలకు సిగ్నల్స్ లేని గ్రామాలు ఉన్నాయిని వాటి కోసం గ్రామాల్లోని ప్రజలను ఈ సర్వ్ ల పరంగా ఎండలకి తీవ్రతకు గురికాకుండా సిగ్నల్ పడే చోటకు తీసుకొని రావొద్దుని కావాలిస్తే మీరు ఉన్నత అధికారులతో మాట్లాడి ఏజెన్సీ గ్రామాలలో ఆన్ లైన్ కి బదులు ఆఫ్ లైన్ సదుపాయం కల్పించాలని సదరు అధికారుకాలకు తెలియపరచండిని, ప్రతి ఇంటిలో కనీస వసతులు ఉన్నాయిని,ప్రస్తుతం ప్రభుత్వం ఏర్పడి పది నెలలు పూర్తిఅయిన ఇంకా ఆన్ లైన్ లో వ్యవస్థ ఏదయినా దరఖాస్తు పెట్టాలన్న ఓపెన్ కావడం లేదని తెలియపరుస్తున్నారుని అలాగే మరుగుదొడ్లు లేక చాలా మంది గ్రామస్తులు ఇబ్బంది పడుతున్నారని దానిని కూడా మినిట్స్ బుక్ లో రాసి ఉన్నత అధికారులు దృష్టిలో పెట్టండిని తెలిపాను ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ సోదే చిట్టి దొర, పంచాయతీ కార్యదర్శి భారతి,పిసా ఉపాధ్యక్షులు వేమన్న, కార్యదర్శి కొండయ్య తదితరులు పాల్గొన్నారు

# శ్రీఆదిత్య డిగ్రీ కళాశాలలో "జీల్" ప్రాంగణ ఎంపిక నిర్వహణ





భీమవరం:పలనాడు జ్యోతి:జువ్వలపాలెం రోడ్, భీమవరం శ్రీఆదిత్య డిగ్రీ కళాశాలలో "జీల్" కంపెనీ వారు ప్రాంగణ ఎంపిక నిర్వహించారు అని కళాశాల డైరెక్టర్ ఎం. శ్రీనివాస్ తెలియజేసారు. ఈ కార్యక్రమములో భాగంగా కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి ఏ.అనురాధ మాట్లాడుతూ, జీనత్ ఇంగ్లీష్ అకాడమీ ఆఫ్ లాంగ్వేజ్ (జీల్) కంపెనీ వారు తమ కళాశాలకు వచ్చి ప్రాంగణ ఎంపిక నిర్వహించారని, ఈ ప్రాంగణ ఎంపికలకు వెస్ట్ గోదావరి మరియు కృష్ణా జిల్లాల నుంచి ఆదిత్య డిగ్రీ కళాశాలల విద్యార్థులు ప్రాంగణ ఎపికలకు 177 మంది ఆదిత్య విద్యార్థులకు ప్రాంగణ ఎంపిక నిర్వహించగా అందులో 102 మంది ఆదిత్య విద్యార్థులు ఎంపికయ్యారని, ఎంపికైన విద్యార్ధులకి వార్షిక ఆదాయం రూ.2,40,000/- అని తెలియజేశారు, అనంతరం ప్రాంగణ ఎంపిక నిర్వహించిన జిల్ కంపెనీ %ఎ=% టీం కి కృత్షతలు తెలియజేసారు.ప్రాంగణ ఎంపిక నిర్వహించడానికి సహకరించిన ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డా. నల్లమిల్లి శేషారెడ్డి, సెక్రటరీ డా. నల్లమిల్లి సుగుణరెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ డా. బి ఈ వి ఎల్ నాయుడు, ప్లేసెమెంట్ కో ఆర్డినేటర్స్ కి మరియు ప్లేసెమెంట్ ఆఫీసర్స్ కి కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమములో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ మావుళ్ళు,ప్లేసెమెంట్ ఆఫీసర్ బ్రహ్మం, కళాశాల ఏ.ఓ.జయ కుమార్ మరియు కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న ఆంధ్ర నాట్యోత్సవం

## ఘనంగా నటరాజ రామకృష్ణ102 వ జయంతి వేడుకలు



రాజమహేంద్రవరం జిల్లా: పలనాడు జ్యోతి: మార్చ్:24, :నాట్యకళా పితామహుడు, పద్మశ్రీ నటరాజ రామకృష్ణ102 వ జయంతి నాట్యోత్సవంలో భాగంగా ప్రకాశ్ నగర్ ధర్మంచర కమ్యూనిటీ హాలులో ఆదివారం మధ్యాహ్నం 3 గంటల నుంచి సప్పాయశోదా కృష్ణ శిష్య బృందం శాస్త్రీయ నృత్య ప్రదర్శన అలరించింది.20 మంది నర్తించారు.సప్పా వంశంలో నాలుగో తరం కళాకారిణులు చిరంజీవి సప్పా జయశివ దుర్గా జాహ్నవి,షణ్ముఖి వరప్రసాదిని బృందం నర్తించిన అంశాలు ఆకట్టుకున్నాయి.అనంతరం డాక్టర్ సప్పా దుర్గాప్రసాద్ నవ్యశ్రీ, దివ్యశ్రీ, శ్రీమతి లక్ష్మీ సుందరి,గౌరీప్రియ, భాను దుర్గ,నయనిక,చంద్రకళ తదితర 25 మంది ఆలయ నృత్యంలోని పుష్పాంజలి, వినాయక స్త్రోత్రం, పంచముఖ లింగ,పంచభూత నర్తనాలు,శ్రీశైలశబ్దం,హాలాహలధారి వంటి పలు ప్రాచీన ఆలయ నృత్యాలు రసరమ్యంగా ప్రదర్శించారు.వారు నర్తించిన అంశాలు నాట్య పండితులు సప్పా దుర్గాప్రసాద్ పాండిత్యాన్ని ప్రస్ఫుటం చేశాయి.ఉదయంనుచి రాత్రివరకు సుమారు 100 మంది నృత్యాంజలిగా ఈ నృత్యంలో పాల్గొన్నారు.అతిథుల చేతుల మీదుగా అందరికీ ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలు అందించి సత్కరించారు.ముగింపు సభలో జక్కంపూడి విజయలక్ష్మి,మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు,సి.సి.సి.చానెల్ ఎం.డి.పంతం కొండలరావు,తుమ్మిడి రామ్ కుమార్,దాట్లవెంకటపతిరాజు, ,భాస్కరరామ్,పవనగిరి స్వామి,మంతెన కేశవరాజు,పి.వి.ఎస్.కృష్ణా రావు, డీసీసీబీ మాజీ చైర్మన్ ఆకుల వీర్రాజు,చావలి రాజేశ్వరరావు, ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ ఎస్.పి.గంగిరెడ్డి, సీనియర్ జర్నలిస్టు వి.వి.ఎస్. కృష్ణకుమార్, పి.బి.వి. సంజీవరావు,మల్లెమొగ్గల గోపాలరావు,డి.శ్రీనివాస్,భాస్కరమూర్తి,సప్పా దేవి తదితరులు పాల్గొన్నారు.

# ఏలూరు కలెక్టరేట్ ముందు కోకో రైతుల ధర్నాకోకో రైతులను ఆదుకోకపోతే ఆత్మహత్యలే శరణ్యం

ఏలూరుజిల్లా మార్చి 24 : పలనాడు జ్యోతి: కోకో గింజల కొనుగోళ్ళను కంపెనీలు నిలిపివేయడం వలన కోకో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని కోకో రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.సోమవారం ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఏలూరు కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. రైతులు వద్ద ఉన్న కోకో గింజలను ప్రభుత్వమే కొనుగోలు చేసి ఆదుకోవాలంటూ కోకో రైతులు నినాదాలు చేశారు. అనంతరం జిల్లా కలెక్టరేట్ లోని స్పందన కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారికి కోకో రైతులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొల్లు రామకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడారు. గత నెల రోజులుగా కోకో రైతులు కోకో గింజలు కొనుగోలు,ధర సమస్యలపై రోడ్లెక్కి ఆందోళన చేస్తున్నారని చెప్పారు.ఈ సమస్యలపై అధికారులు, ప్రభుత్వం కంపెనీలతో మాట్లాడినా కోకో గింజలు కొనుగోలు కంపెనీలు తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు.ఆన్ సీజన్ కోకో గింజలు కొనుగోలు చేయకపోవడం అన్యాయమన్నారు. కోకో తోటలు కౌలుకు తీసుకున్న కౌలు రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతర్జాతీయ మార్కెట్ ప్రకారం ధర ఇవ్వడం లేదన్నారు. వివరంగా నష్టపోయి అప్పులు పాలు అవుతున్న కోకో రైతులకు ఆత్మహత్యలే శరణ్యం అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తగిన పరిష్కారం చూపకుండా మరింత ఆలస్యం చేస్తే కోకో రైతులు మరింతగా నష్టపోతారని చెప్పారు. కంపెనీలు రైతులను భయపెట్టి రోజురోజుకీ ధర తగ్గించి వేస్తున్నాయని చెప్పారు. కిలో కోకో గింజలకు గత నెల రోజుల క్రితం రూ.650 ఉంటే ఆధరను రూ 550,ఆపై రూ. 500 తగ్గించి వేస్తూ రైతులను ఇబ్బందులు గురి చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆన్ సీజన్ గింజలను రూ. 200 నుండి రూ. 240 కే కొనుగోలు చేస్తున్నారని చెప్పారు. కిలో కోకో గింజలకు రూ.900 ధర కల్పించకపోతే రైతులు తీవ్రంగా నష్టపోతారని అన్నారు.

# ప్రజా పరిష్కార వేదికలో మండల మెజిస్ట్రేట్ కి డ్రైనేజీ పై స్లాబు వేస్తున్న వారిపై ఫిర్యాదు చేస్తున్న గార్లపాటి దాసు.







క్రోసూరు పలనాడు జ్యోతి మార్చి 24. క్రోసూరు సోమవారం ప్రజా పరిష్కార వేదికలో క్రోసూరు మండల రెవెన్యూ అధికారి మరియు ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ నాగరాజుకు గ్రామంలో వివిధ సమస్యలపై ఫిర్యాదు చేసిన ఆంధ్రప్రదేశ్ ఎస్సీ ఎస్టీ హక్కుల పరిరక్షణ మండలి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు గార్లపాటి దాసు గత ప్రభుత్వ పాలకులు రాష్ట్రంలోని ఎస్సీలకు ఎస్టీలకు ప్రతి ఇంటికి జలజీవని మిషన్ ద్వారా త్రాగునీరు అందించాలని కాంట్రాక్టర్లకు పనులు అప్పగించగా క్రోసూరు ఎస్సీ కాలనీలో 2023 నవంబర్లో పనులు మొదలు పెట్టి జిల్లాలో కొన్ని సిసి రోడ్లు పగలగొట్టి నేటికీ పూర్తి చేయకుండా వదిలేసినారు. గతంలో జిల్లా కలెక్టర్ కు పలుమార్లు కాంట్రాక్టర్ పై ఫిర్యాదు చేసినను ఇప్పటికీ కాంట్రాక్టర్ పనులు పూర్తి చేయలేదు. క్రోసూరు మెయిన్ రోడ్డు నందు గుంటూరు షెడ్యూల్ కులాల సేవా సహకార సంఘం వారు క్రోసూరులో షెడ్యూల్ కులాల వారికి షాపింగ్ కాంప్లెక్స్ ఆరు గదులు నిర్మించినారు. ఆ షాపింగ్ కాంప్లెక్స్ వెనుక ఉన్న ఆవులు ఆంజనేయులు కుమారులు కొత్తగా పక్క గృహం నిర్మిస్తూ వారి గృహానికి ముందు భాగం ఎస్సీ షాపింగ్ కాంప్లెక్స్ వెనక భాగం పంచాయతీ వారికి సంబంధించిన డ్రైనేజీపై ఇప్పటికే కొంత భాగం స్లాబు వేసి మరి కొంత భాగం సలాబు వేయడానికి రాడ్లు కట్టించినాడు. వీళ్ళ ఇద్దరిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని మండల రెవెన్యూ మేజిస్ట్రేట్ కు గార్లపాటి దాసు రిపోర్ట్ చేశారు.

# ఐఎన్టియుసి జిల్లా నూతన అధ్యక్షుడిగా వాసంశెట్టి గంగాధర్ నియామకం



రాజమహేంద్రవరం:జిల్లా పలనాడు జ్యోతి: మార్చ్:24, ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఐఎన్టియుసి) జిల్లా నూతన అధ్యక్షుడిగా ప్రముఖ కార్మిక నాయకుడు, రాజమండ్రి ఆటోవర్కర్స్ యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షుడు వాసంశెట్టి గంగాధర్ నియమితులయ్యారు. ఈ మేరకు ఐఎన్టియుసి జాతీయ అధ్యక్షుడు, మాజీ ఎంపీ జి.సంజీవరెడ్డి ద్వారా నియామక ఉత్తర్వులు అందుకున్నారు. సోమవారం స్థానిక కంబాలచెరువు వద్దనున్న ఆయన కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో వాసంశెట్టి గంగాధర్ మాట్లాడుతూ, ఐఎన్టియుసితోనే తన ప్రస్థానం ప్రారంభమైందని, మాజీ మంత్రి జక్కంపూడి రామ్మోహనరావు సారథ్యంలో, మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్కుమార్ సలహాల మేరకు కార్మికులకు అండగా నిలబడి వారి హక్కుల పరిరక్షణకు ఉద్యమాలు చేశానని తెలిపారు. ప్రస్తుతం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పటికీ, సంజీవరెడ్డి స్వయంగా తనను హైదరాబాద్కు పిలిపించుకుని తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షుడిగా పనిచేయాలని సూచిస్తూ నియామక ఉత్తర్వులు ఇచ్చారని చెప్పారు. ఐఎన్టియుసి స్వతంత్ర సంస్థ అని, 95 సంవత్సరాల వయసులో కూడా సంజీవరెడ్డి కార్మికుల పక్షాన ఐఎన్టియుసి ద్వారా పోరాటాలు చేస్తున్నారని గంగాధర్ పేర్కొన్నారు. గతంలో తాను ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షుడిగా పనిచేసిన విషయాన్ని గుర్తుచేశారు. ఈ సంస్థకు ఏ పార్టీతోనూ సంబంధం లేదని, కేవలం కార్మికులకు జరుగుతున్న అన్యాయాలపై పోరాటం చేస్తూ వారికి అండగా నిలబడటమే ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఐఎన్టియుసికి, కాంగ్రెస్ పార్టీకి మధ్య చాలా అంతరం ఉందని, దీనిపైనే కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే కమిటీ వేసి పరిష్కరించేందుకు చర్యలు చేపట్టారని తెలిపారు. కార్మిక సంఘాలను మరింత బలోపేతం చేస్తూ జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆటో, లారీ, మోటారు వర్కర్లకు అండగా నిలబడి ఐఎన్టియుసికి పూర్వవైభవం తెస్తామని గంగాధర్ ప్రకటించారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో, మాజీ ఎంపీ మార్గాని భరత్రామ్ నాయకత్వంలోనే తాను పనిచేస్తానని వైఎస్సార్టీయూసీ రాష్ట్ర నాయకత్వానికి తెలియజేశానని ఆయన వివరించారు. ప్రస్తుతం ఆటో డ్రైవర్లు ఎదుర్కొంటున్న ఫిట్నెస్ పరీక్షకు ఎదురవుతున్న ఆటంకాలను తొలగించడానికి త్వరలోనే అధికారులను కలిసి విన్నవిస్తామని పేర్కొన్నారు. ఫిట్నెస్ పరీక్షను ప్రైవేటు సంస్థకు అప్పగించడం వల్ల ఆటో, లారీ, ఇతర వాహనాల డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం వాహన మిత్ర పథకాన్ని అమలు చేసి ఆటో కార్మికులను ఆదుకోవాలని కోరారు. అసంఘటిత కార్మికులు, సంఘటిత కార్మిక రంగాన్ని ప్రత్యేకించి వస్త్ర కార్మికులు, హోటల్ కార్మికుల సంక్షేమానికి పని చేస్తానని గంగాధర్ తెలిపారు. ఐఎన్టియుసి సీనియర్ నాయకులను కలుపుకుని వెళ్తానని, రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీల ప్రజా ప్రతినిధులను కలిసి కార్మికుల పక్షాన వారి సమస్యలను వివరించి పరిష్కరించేందుకు చొరవ తీసుకుంటానని చెప్పారు. ఐఎన్టియుసి ఉభయ రాష్ట్రాల సంయుక్త కార్యదర్శి నారాయణ రావు మాట్లాడుతూ, 1995లో ఐఎన్టియుసిలో చేరిన తాను జక్కంపూడి రామ్మోహనరావు, ఉండవల్లి అరుణ్కుమార్, వాసంశెట్టి గంగాధర్రావు వద్దనే ఓనమాలు నేర్చుకున్నానని తెలిపారు. గత 30 సంవత్సరాలుగా గెయిల్, ఓఎన్జిసి, వేదాంత, కెయిన్ ఎనర్జీ వంటి కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు మెరుగైన వేతన ఒప్పందాలు, ఇతర రాయితీలు ఇప్పించేందుకు యూనియన్ ద్వారా కృషి చేశానని చెప్పారు.

వాసంశెట్టి గంగాధర్ ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షుడిగా నియమితులవ్వడం శుభ పరిణామమని ఆయన అభివర్ణించారు. మరో కార్మిక నాయకుడు లోడ అప్పారావు మాట్లాడుతూ, ఐఎన్టియుసి ద్వారా ఐదు అగ్రిమెంట్లు చేశానని, కార్మికులకు మెరుగైన వేతనాలు ఇప్పించేందుకు పనిచేశానని వివరించారు. వాసంశెట్టి గంగాధర్కు ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షుడిగా అవకాశం రావడం సంతోషకరమని అన్నారు. ఈ సమావేశంలో కోస్టల్ పేపర్స్, ఓఎన్జిసి పెట్రోలియం ఎంప్లాయిస్ యూనియన్, క్వారీ లారీ యూనియన్, రాజమండ్రి ఆటోవర్కర్స్, గోదావరి ట్రాన్స్పోర్ట్, నేషనల్ మోటార్ వర్కర్స్ యూనియన్, యూనో సాల్ట్ కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఐఎన్టియుసి నూతన అధ్యక్షుడిగా నియమితులైన గంగాధర్కు వారు అభినందనలు తెలిపారు.

# వెనుకబడిన వర్గాల అభివృద్ధే కూటమి ప్రభుత్వ ధ్యేయం



బాపట్ల పలనాడు జ్యోతి:మార్చి24, బాపట్ల జిల్లా కర్లపాలెం మండలం స్థానిక పంచాయతీ ఆఫీస్ నందు జరిగిన గ్రామసభలో స్థానిక బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ చేతుల మీదుగా (పీఎం అజయ్,) ప్రధానమంత్రి అనుచిత జాతి అభ్యుదయ యోజన పథకం తాలూకు 5 లక్షల రూపాయల జీవనోపాది సబ్సిడీ రుణాలను పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమం గురించి వారు మాట్లాడుతూ ఏపీ షెడ్యూల్ కాస్ట్ కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఏపీ,ఎస్, సీ, సీ, ఎఫ్సి )ప్రధానమంత్రి అనుచిత జాతి అభ్యుదయ యోజన ( పీఎం, ఏ,జె,ఏ,వై ) పథకం ప్రభుత్వ అమలు చేస్తున్న 100 రోజుల ప్రణాళికలో భాగంగా వెనుకబడిన మహిళా సంఘాల్లోని ఎస్సీ కుటుంబాలకు జీవనోపాధిని మెరుగుపరిచి కుటుంబఆదాయం నెలకు 10,000 మించే విధంగా ప్రోత్స హించి ప్రతి మహిళా లక్షాధికారిని చేయడమే ప్రధాన లక్ష్యంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రధాన ధ్యేయమని ఈ పథకం 50% సబ్సిడీ ద్వారా చిల్లర కొట్టు నిమిత్తం లక్ష రూపాయలు ఇవ్వడం జరుగుతుంది ఇందులో 50000 ఎస్సీ కార్పొరేషన్ సబ్సిడీ 40,000 రాష్ట్రీయ పేదరిక నిర్మూలన సంస్థ నుండి ఉన్నతి నుండి రుణం గాను 10000 లబ్దిదారిని మార్జిన్ మనీ ద్వారా ఈ పథకాన్ని అమలు చేయడం జరుగుతుందనీ వివరించారు.

పలనాడు జ్యోతి
RNI. No. APTEL/2023/86199
తెలుగు దినపత్రిక
మంగళవారం.25.03.2025

# సంపాదకీయం

## విపత్తు నేర్పే పాఠం!

ఇటీవల కాలపు ప్రపంచ అతి పెద్ద ఆరోగ్య విపత్తు కోవిడ్ 19ని ఎదుర్కొని అప్పుడే ఐదేళ్లు గడిచిపోయాయి. 2020 మార్చి 11వ తేదీన ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్ఒ) కోవిడ్‌ని పెను విపత్తుగా ప్రకటించటంతో అన్ని దేశాలూ అప్రమత్తమయ్యాయి. దేశాల మధ్య, పట్టణాలు నగరాల మధ్య, గ్రామాల మధ్య, ఆఖరికి మనిషికీ మనిషికి మధ్య భౌతిక దూరం అనివార్యమై, కనీవినీ ఎరగని పరిస్థితి నెలకొంది. ఎల్లెడలా భయాందోళనలు అలముకున్నాయి. రోజువారీ జీవనం అస్తవ్యస్తమైపోయింది. మన దేశంలో మోడీ ప్రభుత్వం ఎలాంటి ముందస్తు ఏర్పాట్లూ చేయకుండానే లాక్‌డౌన్ ప్రకటించటంతో కోట్లాదిమంది వలస కార్మికుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. లక్షలాది మంది రోజుల తరబడి వందల కిలోమీటర్ల దూరం నడిచి, నానా ఇక్కట్లూ ఎదుర్కొన్నారు. అలాంటి సమయంలో దాహార్తికి నీరై, పగుళ్లు దేరిన కాళ్లకు చెప్పులై, నెత్తిన గొడుగులై, ఆకలికి ఇంత అన్నమై వలస జీవులను ఆదుకోవటానికి తోటి మనుషులు తోడై నిలిచిన తీరు గొప్ప మానవతా దృక్పథానికి అద్దం పట్టింది.

కోవిడ్ రెండో దశలో వ్యాధి ప్రభావం ఎక్కువై, మరణాలు సంభవించినప్పుడు కొన్ని కార్పొరేట్ ఆసుపత్రుల ధనదాహం కంపరం పుట్టించింది. ఆధునిక వైద్య విజ్ఞానంతో ఆదుకోవాల్సిన ప్రభుత్వ పెద్దలు కంచాలు వాయించమని, చప్పట్లు కొట్టమని, దీపాలు వెలిగించమని చేసిన ప్రహసనం ప్రపంచం ముందు నవ్వుల పాలైంది. విపత్తు తీవ్రతను తక్కువగా అంచనా వేసి, ప్రజల ప్రాణాలను పరిహాసం చేసిన దేశాధినేతల్లో అప్పటి, ఇప్పటి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా ఉన్నాడు. ఘోర విపత్తు సమయంలోనూ ఆరోపణలూ అత్యోక్తులతో కాలహరణం చేయడం మన పాలకుల దగ్గరా కనపడింది. ప్రమాద తీవ్రతను, మరణాలను దాచిపెట్టటానికి కేంద్ర ప్రభుత్వం ప్రాధాన్యమిచ్చింది. దేశంలో దాదాపు 4 లక్షల 74 వేల మంది మరణించారని మోడీ ప్రభుత్వం ప్రకటిస్తే- భారతదేశంలో మరణాల సంఖ్య 47 లక్షల వరకూ ఉందని డబ్ల్యుహెచ్ఒ వెల్లడించింది. విపత్తు వేళ దాపరికమూ, గొప్పల వ్యాఖ్యానమూ కొనసాగిస్తే- అవసరమైన చర్యలు చేపట్టడం సాధ్యం కాకుండాపోతుందని కోవిడ్ అనుభవం తేటతెల్లం చేసింది. కోవిడ్ సమయంలో వ్యాక్సిన్ తయారీ, పంపిణీ విషయాల్లో సామ్రాజ్యవాద దేశాలు లాభాల దృష్టితో వ్యవహరించాయి. చిన్న దేశమైన సోషలిస్టు క్యూబా అందుకు భిన్నంగా వ్యాక్సిన్‌ను, తమ వైద్య బృందాల సేవలనూ పలు దేశాలకు నేరుగా అందించింది.

శాస్త్రవేత్తలు, వైద్యులు, నర్సులు, పారిశుధ్య కార్మికులు తదితరుల నిరంతర కృషితోనూ, సేవలతోనూ ప్రపంచం విజయవంతంగా కోవిడ్ మహమ్మారిని తిప్పికొట్టింది. వైద్య వైజ్ఞానిక రంగం ఇలాంటి విపత్తులను ఎదుర్కొని, పైచేయి సాధిస్తుందని మరోసారి రుజువైంది. వ్యవస్థలను, కుటుంబాలను కోవిడ్ అనేక విధాల నష్టపరిచినా చిట్టచివరకు దానినుంచి బయటపడి ముందుకు సాగటం మానవ సమాజ సమిష్టి విజయం.

అయితే, ఇలాంటి ఘోర ఆరోగ్య విపత్తు నుంచి దేశాలూ ప్రభుత్వాలూ ఎన్నో గుణపాఠాలు నేర్చుకోవాలి. వ్యవస్థలు కార్పొరేటు శక్తుల చేతుల్లో ఉండడం, స్వార్థం, బాధ్యతారాహిత్యం, పర్యావరణ హననం వంటివి విపత్తుల వేళ కష్టాలను మరింత పెంచుతాయని గ్రహించాలి. ప్రతి వైపరీత్యంలోనూ కాసులు గడించుకునే కార్పొరేట్ వ్యాపార నమూనా సర్వజన హితానికి ఏమాత్రమూ పనికి రాదని అర్థం చేసుకోవాలి. ప్రమాదం ముంచుకొచ్చినప్పుడు ఆదుకునేది, అస్త్రశస్త్రాలను అందించేది వైజ్ఞానిక శాస్త్రం, శాస్త్రీయమైన సమిష్టి ఆచరణ తప్ప- గతాలూ, వాటి గొప్పతనాలూ కానేకాదని ఒప్పుకోవాలి. కానీ, పాలకులకు అలాంటి పాఠాలు తలకెక్కినట్టు లేదు. ఆరోగ్య ఆపత్కాలంలో కీలకంగా వ్యవహరించాల్సిన ప్రపంచ ఆరోగ్య సంస్థను బలోపేతం చేసే బదులు దానిని నిర్వీర్యపర్చటానికే అమెరికా పూనుకుంటోంది. మనదేశంలోనూ విద్యా వైద్య వైజ్ఞానిక రంగాల్లో పరిశోధనలు పెంచి, ఆయా వ్యవస్థలను మెరుగుపర్చటానికి తగిన నిధుల కేటాయింపు జరగటం లేదు. విపత్తులు విరుచుకుపడ్డప్పుడు హడావిడి పడడం కాదుబీ అవి తలెత్తకుండా చూడడం, తారసపడితే తగు రీతిలో ఎదుర్కోవటం మన కర్తవ్యంగా ఉండాలి. ఇదే విపత్తుల నుంచి విజ్ఞులు నేర్వాల్సిన పాఠం!

## టీటీడీ ధర్మకర్తల మండలి సమావేశంలో వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



కోవూరు (పలనాడు జ్యోతి ) మార్చి 24 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవవర్గం శాసన సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఈరోజు టిటిడి ధర్మకర్తల మండలి సమావేశం సోమవారం తిరుమలలో జరుగుతోంది. తిరుమలలోని అన్నమయ్య భవనంలో బోర్డు చైర్మన్ బీఆర్ నాయుడు ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ సమావేశంలో టిటిడి బోర్డు మెంబర్, కోవూరు నియోజకవర్గ శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా 2025-26 వార్షిక బడ్జెట్‌ను బోర్డు ప్రవేశపెట్టనుంది. గతేడాది రూ. 5,141.74 కోట్లతో బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన టీటీడీ ఈ ఏడాదికి దాదాపు రూ.5,400 కోట్లతో ప్రవేశపెట్టనుంది. ఇప్పటికే సిద్ధం చేసిన 30కి పైగా అజెండా అంశాలపై చర్చించి తీర్మానాలు చేయనున్నారు. గత సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాలపై సమీక్షించడంతో పాటు ఇతర పనులకు నిధులకేటాయింపులపైనా సమావేశంలో తీర్మానాలు చేయనున్నారు.

## పార్లమెంటు ప్రాంగణంలో అరకు కాఫీ స్టాళ్ల ప్రారంభోత్సవంలో పాల్గొన్న రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు యాదవ్



కావలి( పలనాడు జ్యోతి) మార్చి 24 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గం ఈరోజు పార్లమెంటు ప్రాంగణంలో పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు, వాణిజ్య మరియు పరిశ్రమలు శాఖ మంత్రి పియూష్ గోయల్ చేతుల మీదుగా అరకు కాఫీ స్టాళ్లను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కేంద్ర పౌర విమానయాన శాఖామాత్యులు రామ్మోహన్ నాయుడు, ఎంపీలు సీఎం రమేష్, భరత్ బీద మస్తాన్ రావు యాదవ్ పాల్గొన్నారు.

# మనసులో మాట

## మన చరిత్ర అసమగ్రం!



జాతీయోద్యమ స్ఫూర్తి, సాయుధ పోరాట దీప్తుల ఉమ్మడి జ్ఞాపకం నంబూరి పరిపూర్ణ. ఆనాడు దేశభక్తి గీతాలను ఆలపిస్తూ, సామాన్యుల్లో స్వాతంత్య్ర కాంక్షను రగిలించేందుకు కృషి చేశారు. విద్యార్థి సంఘం నాయకురాలిగా సాయుధ పోరాటంలో పాల్గొని ధీరవనితగా నిలిచారు. సామ్యవాద సిద్ధాంతపు వెలుగుదారుల్లో మొదలైన ఆమె జీవన ప్రస్థానం ఆనాటి చరిత్రకు సాక్ష్యం. 91 ఏళ్ల పరిపూర్ణ తన ఉద్యమ జీవితంనాటి కొన్ని స్మృతులను, మరికొన్ని సంగతులను నవ్యతో పంచుకున్నారు.

"భారతదేశ స్వాతంత్య్రోద్యమం అనగానే ఇదంతా కాంగ్రెస్ నాయకుల త్యాగఫలం అనుకుంటాం. గాంధీ టోపీ, ఖద్దరు దుస్తులు ధరించిన వారందరినీ జాతీయోద్యమ నాయకులు అనలేం. మహాత్మాగాంధీ సత్యాగ్రహానికి సమాంతరంగా ఖుదీరాంబోస్, భగత్‌సింగ్, నేతాజీ వంటి అసమాన యోధుల సాయుధ మార్గం సాగింది. భారత కమ్యూనిస్టు పార్టీ పోరాటం నడిచింది. అయితే, జాతీయోద్యమ చరిత్రలో కాంగ్రెస్ పార్టీలోని కొందరు వ్యక్తులకు మినహా మిగతా ఉద్యమ శక్తులకు అంతగా ప్రాధాన్యత లభించలేదు. కనుక మన జాతీయోద్యమ చరిత్ర అసమగ్రం అంటాను. కమ్యూనిస్టులకు చోటులేని స్వాతంత్య్రోద్యమ చరిత్ర అసంపూర్ణం. వారి త్యాగాలకు తగిన గుర్తింపు లభించలేదనేదే నా ఆవేదన.

చరిత్రకెక్కని నిజాలు...సోషలిస్టు రష్యాను అభిమానించే నెహ్రూ ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీపై నిషేధం విధించారు. మనది కూడా సామ్యవాద దేశంగా మారుతుందేమోననే భయమే దీనికి కారణం. అంతేకాదు, గాంధేయవాదులమని చెప్పే కాంగ్రెస్ నాయకులు కొందరు ఆంధ్రా, తెలంగాణ ప్రాంతాల్లో కాన్సన్‌ట్రేషన్ క్యాంపులు పెట్టి మరీ కమ్యూనిస్టులను వేధించారు. ఆంధ్రాలో అయితే ఆనాటి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు ఆదేశాలతో మలబారు పోలీసులు, సీఆర్పీఎఫ్ దళాలు కృష్ణా జిల్లాలోని కాటూరు, ఎలమర్రు గ్రామాల్లోని కమ్యూనిస్టు పార్టీ సానుభూతి పరుల ఇళ్లమీద దాడులు చేశారు. ఆడవాళ్లమీద అకృత్యాలకు పాల్పడ్డారు. ఇలా కొన్ని వందల మంది అశువులు బాశారు. మరి వారంతా ఉద్యమించిందీ, ప్రాణాలు పోగొట్టుకున్నదీ దేశం కోసమే కదా! స్వాతంత్య్రోద్యమ చరిత్రలో ఆ ప్రాణాలకు విలువ లేదా?

ఆకలియాత్రలు...మా సొంత ఊరు కృష్ణా జిల్లాలోని బొమ్మలూరు. పెరిగింది మాత్రం గన్నవరం తాలూకాలోని బండారిగూడెంలో. మేము ఆరుగురు సంతానం. మా పెద్దన్న శ్రీనివాసరావు, చిన్నన్నయ్య దుర్వాస మహర్షి స్వాతంత్య్ర పోరాటంలో పాల్గొని జైలుకు వెళ్ళారు. వారిని చూసి నేనూ చిన్నతనం నుంచి సభలు, సమావేశాల్లో పాల్గొని, దేశభక్తి గీతాలు పాడేదాన్ని. ఒకసారి మా పెద్దన్న నేతృత్వంలో గన్నవరం పరిసర గ్రామాల్లో 'ఆకలియాత్రలు' పేరిట బ్రిటిష్ వారి దోపిడీకి వ్యతిరేకంగా ఇంటింటి ప్రచారం జరిగింది. అప్పుడు ఏడేళ్ల వయసున్న నేనూ అందులో పాల్గొన్నాను.

బాల ప్రహ్లాదుడిగా నటించా...రెండవ ప్రపంచ యుద్ధ సహాయనిధి సేకరణ కోసం మా స్కూల్ టీచర్లు విజయవాడలో ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. అప్పుడు పదేళ్ల వయసున్న నేను 'పాదుకా పట్టాభిషేకం' నాటకంలో భరతుడి పాత్ర పోషించాను. అందులో నా నటన చూసిన మీర్జాపురం జమీందారు 'భక్తప్రహ్లాద' సినిమాలో బాల ప్రహ్లాదుడి పాత్రకు నన్ను ఎంపిక చేశారు. అలా 1941లో వచ్చిన శోభనాచల స్టూడియోస్ 'భక్తప్రహ్లాద' చిత్రంలో వేమూరి గగ్గయ్య, చదలవాడ రాజేశ్వరి లీలావతి, మల్లాది రామకృష్ణ శాస్త్రి వంటి హేమాహేమీలతో నటించాను. ఆ తర్వాత సినిమాల్లో అవకాశం వచ్చినా, చదువుకు దూరం కావడం ఇష్టంలేక వద్దన్నాను. 75ఏళ్ల కిందట...1947, ఆగస్టు 15వ తేదీ. పరాయి పాలన పీడ వదిలిందనే ఉత్సాహంతో ఊరూరా సంబరాలు అంబరాన్నంటాయి. భారత దేశానికి స్వాతంత్య్రం సిద్ధించిందనే సంతోషంతో చాలామంది డప్పుల వాద్యాలతో, దేశభక్తి నినాదాలతో ఊరేగింపులు జరిపారు. మిఠాయిలు పంచుకున్నారు. అప్పుడు నేను కాకినాడ పీఆర్ కాలేజీలో ఇంటర్ చదువుతూ... స్టూడెంట్ ఫెడరేషన్ విద్యార్థి సంఘంలో చురుగ్గా పనిచేస్తున్నాను. సమకాలీన రాజకీయ పరిస్థితులమీద స్పష్టమైన అవగాహన ఉంది. దేశ విభజనను జీర్ణించుకోలేక నేను ఆ వేడుకల్లో పాల్గొనలేదు.గోదావరి పుష్కరాల్లో దేశభక్తి గీతాలు...ఇది 1944 నాటి మాట... రాజమండ్రి సెంట్రల్ జైల్లో ఖైదీగా ఉన్న మా అన్నయ్యను చూసేందుకు వెళ్లాం. అదే సమయంలో గోదావరి పుష్కరాలు కావడంతో రాజమండ్రి వీధుల నిండా జనసందోహమే! ప్రజల్లో స్వాతంత్య్ర కాంక్షను రగిలించేందుకు ఇదే సరైన సందర్భమని భావించిన తూర్పుగోదావరి జిల్లా కమ్యూనిస్టు పార్టీ నాయకులు ... పుష్కరాల్లో జనం కూడిన ప్రతిచోటా సమావేశాలు నిర్వహించారు.. ఆ వేదికలపై నేను దేశభక్తి గీతాలు పాడేదాన్ని. నెలరోజులు అక్కడే ఉన్నాను.. ఆ తర్వాత కమ్యూనిస్టు పార్టీ నాయకుడు మహీధర జగన్మోహనరావు చొరవతో నా పాఠశాల విద్య రాజమండ్రిలోనే కొనసాగింది.

# ఆయుష్

## గర్భిణిలు వ్యాయామం చేయొచ్చా! నిపుణులు ఏమంటున్నారంటే!



గర్భిణిలు వ్యాయామం చేయొచ్చా! నిపుణులు ఏమంటున్నారంటే!అన్నపూర్ణ మ్యారేజెస్ వరల్డ్ వైడ్‌గా తెలుగు వారు ఎక్కడున్నా అన్ని కులముల వారికి పెళ్లి సంబంధములు కుదర్చడంలో టాప్ పొజిషన్సంఎం 93979 79750గర్భిణులు వ్యాయామాలకు దూరంగా ఉంటూ ఉంటారు. పూర్వం వ్యాయామాలు చేసే అలవాటు ఉన్నవాళ్లు కూడా గర్భంతో వ్యాయామాలు చేయడానికి భయపడుతూ ఉంటారు.. నిజానికి వ్యాయామంతో సుఖ ప్రసవం జరిగే అవకాశాలు మెరుగవుతాయి. అయితే ఎలాంటి వ్యాయామాలు సురక్షితమైనవో వైద్యులను అడిగి తెలుసుకుని, ఆ వ్యాయామాలనే సాధన చేయాలి. వ్యాయామంతో కటి కండరాలు, ఎముకలు దృఢపడతాయి. అంతే కాదు. ప్రసవ సమయంలో, ప్రసవం తర్వాత అవసరానికి మించి బరువు పెరిగే సమస్య తప్పుతుంది. ప్రసవ నొప్పులు కూడా తగ్గుతాయి. ప్రసవం తర్వాత కోలుకునే సమయం కూడా తగ్గుతుంది. కాబట్టి ఎలాంటి ప్రసవసంబంధ, పునరుత్పత్తి వ్యవస్థకు సంబంధించిన ఆరోగ్య సమస్యలు లేనివారు తేలికపాటి వ్యాయామాలు గర్భిణిగా ఉన్న సమయంలోనూ చేయవచ్చు. ఇలాంటి వ్యాయామాలు చేయకూడదుపొత్తికడుపు మీద ఒత్తిడి పెంచే వ్యాయామాలతో పాటు, పరుగు, గెంతడం లాంటి వ్యాయామాలు చేయకూడదు. ఎంత ఫిట్‌గా ఉన్నవాళ్లైనా సరే వైద్యులను సంప్రతించకుండా ఎలాంటి వ్యాయామాలు చేయకూడదు. జంపింగ్ జాక్స్, స్క్వాట్స్, స్కిప్పింగ్, ఎక్కువ బరువులతో కూడిన వ్యాయామాలకు దూరంగా ఉండాలి. గర్భదశలో శరీరం ఎన్నో మార్పులకు లోనవుతూ ఉంటుంది. ఒత్తిడిని భరిస్తూ ఉంటుంది. రక్త పరిమాణం పెరగడం, ఫలితంగా రక్తపోటు పెరగడం లాంటి మార్పులూ జరుగుతూ ఉంటాయి. కాబట్టి విపరీతంగా అలసటకు లోను చేసేవి, విపరీతంగా చెమటలు పట్టించేవి, ఊపిరి ఆడనంతగా ఒత్తిడికి లోను చేసే వ్యాయామాలకు దూరంగా ఉండాలి. వాకింగ్ఇది గర్భిణులకు సురక్షిత వ్యాయామం. తక్కువ తీవ్రతతో కూడిన ఈ వ్యాయామంతో గుండె కొట్టుకునే వేగం పెరుగుతుంది. అయితే వేగం సౌకర్యవంతంగా ఉండేలా చూసుకోవాలి. నడుస్తున్నప్పుడు ఒక వాక్యం పూర్తిగా మాట్లాడలేకపోతున్నారు అంటే, అవసరానికి మించి శరీరాన్ని కష్టపెడుతున్నారు అని అర్థం. కాబట్టి వేగం తగ్గించి, సౌకర్యవంతంగా ఉండే వేగంతోనే నడవాలి. తొమ్మిదవ నెల నిండేవరకూ కూడా నడక కొనసాగించవచ్చు. జాగింగ్ఎంతో అనుభవం ఉన్న జాగర్ అయితేనే గర్భం దాల్చిన తర్వాత కూడా జాగింగ్ చేయవచ్చు. అయితే జాగింగ్ వేగం, దూరం మాత్రం తగ్గించుకోవాలి. శరీరం కుదుపులకు గురయ్యేలా జాగింగ్ చేయకూడదు. అలాగే నెలలు నిండేకొద్దీ శరీరం బరువు పెరుగుతుంది కాబట్టి జాగింగ్ వేగం తగ్గించాలి. జాగింగ్ ఇబ్బందిగా అనిపించినప్పుడు ఆపేసి, నడకతో సరిపెట్టుకోవాలి. ఈతగర్భిణులకు అన్నివిధాలుగా సురక్షితమైన వ్యాయామం ఇది. పెరిగిన శరీర బరువుతో అలసిన శరీరాలు ఈతతో సేద తీరతాయి. శరీరం తేలికైన భావన కలుగుతుంది. గుండె వేగం పెరిగి రక్తప్రసరణ మెరుగవుతుంది. స్వాంతన కూడా దక్కుతుంది. యోగాగర్భం దాల్చినప్పుడు, కండరాలు, లిగమెంట్లు సాగుతాయి. ఈ స్థితికి శరీరం తట్టుకోవాలంటే అందుకు తోడ్పడే యోగాసనాలు వేయాలి. అయితే పూర్వ అనుభవం ఉన్నప్పుడు మాత్రమే అనుభవజ్ఞులైన శిక్షకుల సమక్షంలో యోగాసనాలు సాధన చేయాలి.

వెయిట్ ట్రైనింగ్గర్భిణిగా ఉన్న సమయంలో కండర నిర్మాణానికి వెయిట్ ట్రైనింగ్ చేయవచ్చు. అయితే బరువులను పట్టుకుని వెల్లకిలా పడుకుని చేసే వ్యాయామాలు చేయకూడదు. ఎక్కువ బరువులను ఎత్తే ప్రయత్నం చేయకూడదు. పొత్తికడుపు కండరాల మీద ఒత్తిడి పడే భంగిమల్లో వెయిట్ ట్రైనింగ్ చేయకూడదు. మరీ ముఖ్యంగా నాల్గవ నెల నుంచి తొమ్మిదవ నెల గర్భం సమయంలో బరువులతో కూడిన వ్యాయామాలకు దూరంగా ఉండాలి.

కీళ్ల జాగ్రత్తప్రసవ సమయంలో వ్యాకోచించడానికి అనువుగా గర్భిణిగా ఉన్న సమయంలోనే కీళ్లు కొంత వదులవుతాయి. ఈ సమయంలో కటి ప్రదేశంలోని కీళ్లు వదులుగా మారతాయి. కాబట్టి కటి ప్రదేశంలో బరువు పడే వ్యాయామాలకు దూరంగా ఉండాలి. యోగా, ఈత, నడక, పైలేట్స్ లాంటి వ్యాయామాలకే పరిమితం అవడం మేలు. వీటికి బదులు ఎగిరి దూకడం, గెంతడం లాంటి వ్యాయామాలు చేయకూడదు.

సమతౌల్యం జాగ్రత్తగర్భంతో శరీరం బరువు పెరుగుతుంది కాబట్టి పూర్వంలా శరీరాన్ని బ్యాలెన్స్ చేయడం కష్టం. కాబట్టి వ్యాయామం చేసే సమయంలో శరీర కదలికల మీద ఓ కన్నేసి ఉంచాలి. తొట్రుపడడానికి, అదుపు తప్పడానికి వీలున్న వ్యాయామాలు చేయకూడదు. ఒంటి కాలు ఆసరాతో చేసే వ్యాయామాలు చేయకూడదు.

సైక్లింగ్సాధారణ సైకిల్ తొక్కడం మంచిది కాదు. దీంతో ప్రమాదాలకు ఆస్కారం ఎక్కువ. కాబట్టి స్టేషనరీ సైకిల్ తొక్కవచ్చు. ఇది తక్కువ ప్రభావం చూపించినా సురక్షితమైనది కాబట్టి ఈ సమయంలో దీన్ని ఎంచుకోవడమే ఉత్తమం.

వాటర్ ఏరోబిక్స్5వ నెల నుంచి ప్రసవం ముందు వరకూ నీళ్లలో నడుము వరకూ మునిగి ఉండి చేసే ఏరోబిక్ వ్యాయామాలు మంచివి. కండరాలకు సుతిమెత్తని వ్యాయామం అందించే వాటర్ ఏరోబిక్స్ వల్ల బడలిక, అలసట కూడా తొలగుతాయి. శరీరం మీద వ్యాయామంతో పడే ఒత్తిడి కూడా తక్కువే! నీళ్లలో మునిగి ఉండడం వల్ల కీళ్ల మీద కూడా ఒత్తిడి తగ్గుతుంది.



## కస్టర్డ్ యాపిల్ ఐస్‌క్రీమ్



కావలసినవి: ఫ్యాట్ తీయని పాలు – అర లీటరు, పాల పొడి – అరకప్పు, క్రీమ్ – 100ఎంఎల్, సీతాఫలాలు – మూడు(మీడియం సైజు), పంచదార పొడి – అరకప్పు.

తయారీ విధానం: పాలను ఒక బౌల్‌లోకి తీసుకుని అందులో పాల పొడి వేసి బాగా కలపాలి. ఉండలు లేకుండా చూడాలి. తరువాత పాలను స్టవ్‌పై పెట్టి మరిగించాలి. పాలు మరుగుతున్న సమయంలో స్టవ్ ఆర్పేసి క్రీమ్ వేయాలి. బాగా కలిపి చల్లారనివ్వాలి. చిన్న బౌల్‌లోకి విత్తనాలు తీసేసి సీతాఫలం గుజ్జు తీసుకోవాలి. ఇప్పుడు ఆ గుజ్జును మిక్సీ జార్‌లో వేసి, పంచదార పొడి, మరిగించిన పాలు వేసి బ్లెండ్ చేసుకోవాలి. తరువాత ఒక జార్‌లో పోసి గాలి పోకుండా మూత పెట్టి ఫ్రిజ్‌లో రెండు గంటలు పెట్టాలి. మళ్లీ రెండోసారి మిక్సీలో వేసి బ్లెండ్ చేసి, తిరిగి జార్‌లో పోసి ఫ్రిజ్‌లో కనీసం 8 గంటల పాటు పెట్టాలి. చివరగా చల్లటి ఐస్‌క్రీమ్ సర్వ్ చేసుకోవాలి.

## మ్యాంగో బేక్డ్ యోగర్ట్





మ్యాంగో బేక్డ్ యోగర్ట్కావలసినవి: కండెన్స్‌డ్ మిల్క్ – 300 ఎంఎల్, హంగ్ కర్డ్ – 100గ్రా, క్రీమ్– 100ఎంఎల్, మామిడి పండ్లు – రెండు, పంచదార – 100గ్రా.

తయారీ విధానం: హంగ్ కర్డ్‌ను చిలకాలి. తరువాత పంచదార పొడిని కలపాలి. ఇప్పుడు కండెన్స్‌డ్ పాలు, కుకింగ్ క్రీమ్ వేసి కలియబెట్టాలి. మామిడి పండును చిన్నచిన్న ముక్కలుగా కట్ చేసి వేయాలి. ఒక ట్రేలో పోయాలి. డబల్ బాయిలర్‌లో పెట్టి ఓవెన్‌లో(120డిగ్రీల సెంటీగ్రేడ్) అరగంటపాటు బేక్ చేయాలి. మామిడి పండు ముక్కలతో గార్నిష్ చేసుకుని చల్లటి మ్యాంగో బేక్డ్ యోగర్ట్‌ను సర్వ్ చేసుకోవాలి.

# ఓం అంతర్యామి

## పిల్లలకు ఏది నేర్పించాలి?





మన సమాజంలో ఎక్కువగా రెండు తరాలకు చెందిన ప్రజలు ఉంటారు. ఒక తరం వారు ఒకలా ఆలోచిస్తే, మరో తరం మరో విధంగా ఆలోచిస్తుంది. తమ మాట అందరూ వినాలని ప్రతి ఒక్కరూ అనుకుంటున్నారు. దీంతో తరాల మధ్య అభిప్రాయబేధాలు నానాటికీ పెరిగిపోతున్నాయి. ఈ ధోరణి ఇంతకుముందు కాలంలోనూ ఉండేది. కానీ ఈ మధ్య మరీ ఎక్కువయింది. తమ పిల్లలకు ఏది నేర్పించాలో తెలియక, బేధాభిప్రాయాలను ఎలా తగ్గించాలో అర్థంకాక తల్లితండ్రులు అయోమయంలో ఉంటున్నారు. కాలక్రమేణా ఎన్నో మార్పులు వస్తూ ఉంటాయి. ఆచారాలూ, సంప్రదాయాలూ మారుతూ ఉంటాయి. మనం పిల్లలకు గౌరవ మర్యాదలు నేర్పిస్తాం. ఎవరైనా ఏదైనా ఇస్తే 'థ్యాంక్స్' చెప్పమంటాం. మంచీ, మర్యాదా తప్పకుండా నేర్పాల్సిందే. కానీ పిల్లలకు అర్థమయ్యేలా చెప్పాలి. అంతేకాని బలవంతంగా ఏదీ బోధించలేం. ప్రపంచంలో ఎన్నో మంచి విషయాలు జరుగుతున్నాయి. పూర్వం నార్వేలో విద్యావిధానం తక్కువ స్థాయిలో ఉండేది. దాన్ని మెరుగుపరచడం కోసం... ముందుగా వాళ్ళు హెూంవర్క్ తీసేశారు. ఉదయం బడికి వచ్చే పిల్లలకు చదువు మీద శ్రద్ధ ఉండడం లేదు. తరగతి గదిలో ఉన్నా.. 'ఎప్పుడెప్పుడు బయటకు వెళ్ళి ఆడుకుంటామా?' అనేదే ధ్యాస. ఇది గమనించి... కేవలం రెండు గంటలు మాత్రమే చదువుకు కేటాయించారు. మిగిలిన సమయమంతా ఆడుకోవచ్చు. ఈ మార్పు వల్ల జరిగిందేమిటంటే... పిల్లలు రోజంతా బయట ఆడుకొనేవారు. క్లాసులోకి వచ్చాక... చదువు మీద పూర్తి శ్రద్ధ పెట్టడం మొదలెట్టారు. తద్వారా నార్వేలో విద్యా విధానం ఎంతో పురోగతి సాధించింది. ఒకప్పుడు ఆరో స్థానంలో ఉన్న ఆ దేశం ఇప్పుడు మొదటి స్థానాన్ని చేరుకుంది. మన సమాజం ఈ పద్ధతిని అనుసరించగలుగుతుందా? ఆధునికమైన ఏయే పద్ధతులు సఫలమయ్యాయో, ఏవి అందరికీ ప్రయోజనకరంగా ఉంటాయో... వాటిని అవలంబించడం కోసం మనమంతా ఏకం కావాలి. తద్వారా ఒక నూతన శకానికి నాంది పలకాలి. అందులో ప్రతి ఒక్కరూ సఫలీకృతులు కావాలి. ఈనాటి యువతరాన్ని గమనిస్తే.. ఎంతోమంది ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. బెలూన్‌లో గాలిని అలాగే ఊదుతూ పోతే ఏమవుతుంది? ఏదో ఒక క్షణంలో పేలిపోతుంది. అలాగే పిల్లల్ని 'నువ్వు ఇలా కావాలి, నువ్వు అలా కావాలి' అంటూ పసితనం నుంచే 'సక్సెస్' అనే గాలిని ఊదుతూ పోతే... ఆ మాటలు వారిలో బాగా నాటుకుపోతాయి. కానీ అలా జరగనప్పుడు వాళ్ళు తీవ్రమైన నిర్ణయాలు తీసుకుంటారు. ఈ వ్యాధి పిల్లలనే కాదు, సమాజాన్నంతటినీ పట్టి పీడిస్తోంది. 'ఆత్మహత్య చేసుకోవడం తప్పు' అని ఏ పిల్లవాడు గ్రహించకపోయినా... సమాజమంతా మేలుకోవాల్సిన సమయం ఆసన్నమైనట్టే. పిల్లలు తమ జీవితానందాన్ని పొందాలి. కానీ వాళ్ళు బాల్యాన్ని కోల్పోతున్నారు. విజయం సాధించాలనే ఈ రోగం అతి భయంకరమైనది.

మీరు అనుకున్నవన్నీ జరిగినంత మాత్రాన సక్సెస్ అయినట్టు కాదు. విజయం మీతోనే ప్రారరంభమవుతుంది. అది ఒక పువ్వు లాంటిది. మొక్కకు నీరు పోస్తే... పువ్వు దానంతట అదే విరబూస్తుంది. చేత్తో బలవంతంగా లాగితే... ఏ పువ్వూ వికసించదు. మీరు ఎంత ప్రయత్నించినా అది జరగని పని. ఆ పుష్పాన్ని తనకుతానుగా వికసించనివ్వండి. నిజానికి విజయం మిమ్మల్ని ఎప్పుడో వరించింది. మీరు ఏనాడైతే తొలి శ్వాస తీసుకున్నారో.. ఆ రోజే మీరు విజయం సాధించారు.

ఎడిటర్ : రామిశెట్టి శ్రీనివాసరావు RNI. No. APTEL/2023/86199
పలనాడు జ్యోతి
అక్షరమే ఆయుధంగా...
తెలుగు దినపత్రిక



# ప్రైవేటు పాఠశాలలలో మౌలిక వసతుల జాడేది ?

## తీరని విద్యార్థుల దాహం
## నిబంధనలను బేకాతర్ చేస్తున్న ప్రైవేటు యాజమాన్యాలు
## మౌలిక వసతులను పకడ్బందీగా అమలు చేయాలి
## సామాజిక కార్యకర్త కర్నె రవి



పల్నాడుజ్యోతి: (మణుగూరు) మార్చి 24బీ విద్యార్థుల నుంచి వేలకు వేల రూపాయలను ఫీజులుగా తీసుకుంటున్న ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థులకు కనీస మౌలిక వసతుల కల్పన విషయంలో మాత్రం ఏం పట్టనట్లు వ్యవహరిస్తున్నారని ప్రభుత్వ నిబంధనలు పాటించని ఆయా ప్రైవేట్ విద్యాసంస్థలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని విద్యార్థులకుకనీససౌకర్యాలు

కల్పించాలని సామాజిక కార్యకర్త కర్నెరవిఅన్నారుఈసందర్భంగా

ఆయనమాట్లాడుతూవిద్యార్థుల తల్లిదండ్రులను ఆకర్షించేందుకు రకరకాల పేర్లతో పినపాక నియోజకవర్గం లో ప్రైవేట్ పాఠశాలలను ఏర్పాటు చేస్తున్న యాజమాన్యాలు

ఒలంపియాడ్, టెక్నో, డిజిటల్, ఇంటర్నేషనల్, ఫౌండేషన్ వంటి తోక పేర్లతో పాఠశాలలను ఏర్పాటు చేస్తున్నారని, ఆరోపించారు ఇలాంటి స్కూల్ లను నిర్వహించవద్దని ప్రభుత్వం పలుమార్లు ఆదేశాలు కూడా ఇచ్చింది కానీ తమను ఆపేది ఎవరన్నట్టు పలు ప్రైవేటు బడుల యాజమాన్యాలు ఇష్టారాజ్యంగా ముందుకెళ్తున్నాయన్నారు ఓవైపు యథేచ్ఛగా ఫీజులు వసూలు చేస్తున్నప్రైవేటు పాఠశాలలు విద్యార్థులకు కనీస వసతలు కల్పించడంలో విఫలమ

వుతున్నాయని అగ్రహం వ్యక్తం చేశారుప్రైవేటు బడుల నిర్వహణ విషయంలో ప్రభుత్వం నుంచి స్పష్టమైన ఆదేశాలు ఉన్నప్పటికీ ఆశించిన మేర అమలు కావటం లేదన్నారు ఇంగ్లీషు మీడియంపై మోజు, కార్పొరేటు స్కూళ్లపై వ్యామోహంతో తమ బిడ్డల భవిష్యత్ బాగుండాలని ప్రైవేట్ పాఠశాలల్లో చేర్పిస్తున్న తల్లిదండ్రు

లకు కన్నీరే మిగులుతుందని ఆవేదన వ్యక్తం చేశారు పీజుల పేరుతో లక్షలు కుమ్మరిస్తున్నా సౌకర్యాలు మాత్రం కరువయ్య

యన్నారు కోన్ని ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థుల దాహం తీరడం లేదని పాఠశాలల్లో సౌకర్యాలు మేడిపండు చందంగా ఉన్నాయని పేర్కొన్నారు రోజంతా బడిలో గడిపే ఆడిపాడే విద్యార్థులకు ఇంటి నుంచి తెచ్చుకునే లీటరు మంచినీరు ఏ మాత్రం చాలడం లేదని,దీంతో పాఠశాలల్లో ఉన్న చేతిపంపులు, కుళాయిలు, వాటర్ ట్యాంకుల్లో రక్షితంకానినీటినేతాగుతున్నారనిదీంతో విద్యార్థులు పలు మార్లు జబ్బుల బారిన ఘటనలు ఉన్నాయన్నారు ఒకవైపు వేసవితో మండే ఎండలుఇరుకైన గదులలో విద్యార్థులకువేడినీరేఆధారమవుతుందని, సౌకర్యాలు కల్పించాల్సిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు కనీసం స్పందించకుండా కూల్ వాటర్ ను కూడాఅందుబాటులో ఉంచకుండా విద్యార్థుల జీవితాల

తోచెలగాటమాడుతున్నాయన్నారు ప్రైవేటు పాఠశాలలలో మౌలిక వసతుల జాడే మచ్చుకైనా కనిపించడం లేదని ధ్వజమెత్తారుచాలా ప్రైవేటు పాఠశాలలకు సరైన భవనాలు ఉండటం లేదని అద్దెకు భవనాలతో గాలి, వెలుతురు కూడా సరిగా లేని బడులు చాలాచోట్ల దర్శనమిస్తున్నాయని,

కొన్ని బడులకు ఫైర్ సెఫ్టీ కూడా లేదని ఏదైనా ప్రమాదం జరిగితే బాధ్యులు ఎవరని ఆయన ప్రశ్నించారుప్రతి ప్రవేట్ పాఠశాలలో బిల్డింగ్ నిర్వహణ నుంచి టీచర్ల జీతాల వరకు ఏ విషయం తీసుకున్నలోపాల పుట్ట బయటపడే పరిస్థితులు ఉన్నాయన్నారు ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించి ప్రైవేట్ పాఠశాలలలో తనిఖీలు చేపట్టాలని, విద్యార్థులకు కనీస మౌలిక వసతులను కలిపించాలని కర్నెరవి డిమాండ్ చేశారు

# ప్రతి ఎకరాకి సాగు నీరు అందేలా చర్యలు తీసుకోవాలి- మంత్రి సుభాష్



అమలాపురం పలనాడు జ్యోతి మార్చి 24:రామచంద్రపురం, నియోజకవర్గం లో ప్రతి ఎకరాకి సాగునీరు అందించేలా అధికారులు డిస్ట్రిబ్యూటరీ కమిటీలు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి శుభాష్ తెలిపారు. సోమవారం రామచంద్రపురం పట్టణంలోని లయన్స్ క్లబ్ కళ్యాణ మండపంలో ఇరిగేషన్, డ్రైన్స్ అధికారులు, డిస్ట్రిబ్యూటరీ కమిటీలు, రైతులతో మంత్రి సమావేశమై రామచంద్రపురం నియోజకవర్గంలో సాగునీటి ఎద్దడి తలెత్తకుండా తీసుకోవలసిన చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రస్తుతం పంట పొలాలు ఈనిక దశలో ఉన్నాయని, సాగునీటి ఎద్దడి తలెత్తకుండా ప్రతి ఎకరానికి సాగునీరు అందించేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఏ ఒక్క ఎకరం కూడా ఎండడానికి వీలు లేదన్నారు. గతంలో డ్రైనేజీలు, కాలువలను పట్టించుకోకపోవడంతో గుర్రపు డెక్క,పూడిక తో నిండి అధ్వానంగా తయారయ్యాయన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక డ్రైనేజీలు కాలువలను బాగు చేయడంపై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. అధికారులు కూడా గతంతో పోలిస్తే ఇప్పుడు మెరుగ్గా పనిచేస్తున్నారని కితాబు ఇచ్చారు. రైతు 10 వేళ్ళు మట్టిలో పెడితేనే మన 5 వేళ్ళు నోట్లోకి వెళ్తాయని గుర్తు చేశారు. డిస్ట్రిబ్యూటరీ కమిటీలు అధికారులకి రైతులకి మధ్య వారధిలా పని చేయాలన్నారు. డిస్ట్రిబ్యూటరీ కమిటీలు క్షేత్రస్థాయిలో ఎక్కడ నీరందడం లేదో గుర్తించి అధికారుల దృష్టికి తీసుకెళ్లి సాగునీటి సమస్యలను పరిష్కరించేలా చర్యలు చేపట్టాలన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొమ్మిది నెలల నుంచి గతంలో ఉన్న సమస్యలను అధిగమించి అందరూ కష్టపడి పని చేస్తున్నారన్నారు. ఎక్కడో కొన్నిచోట్ల శివారు భూములకు నీరందకపోతే మండలమంతా సాగు నీరందడం లేదని కొంతమంది ప్రచారం చేస్తున్నారని, అది తగదని హితవు పలికారు. డిస్ట్రిబ్యూటరీ కమిటీలు మెరుగ్గా పనిచేస్తున్నాయని.. ఇంకా మెరుగ్గా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. సూపర్ సిక్స్ లో భాగంగా ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేరుస్తుందన్నారు. త్వరలోనే రైతులకు అన్నదాత సుఖీభవ కింద పెట్టుబడి సాయం అందించే విధంగా నిధులు విడుదల చేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు.

కార్యక్రమంలో ఇరిగేషన్ ఈ ఈ రామకృష్ణ, డ్రైన్స్ డీ ఈ పోచరావు, డిస్ట్రిబ్యూటరీ కమిటీ కాజులూరు, రామచంద్రపురం, ఎర్ర పోతవరం,కోటిపల్లి అధ్యక్షులు ఎల్ కృష్ణ చైతన్య, ఎం.సత్యనారాయణ రెడ్డి, ఎన్.సుబ్రహ్మణ్యేశ్వర రావు , విజయరామరాజు అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధి అంతం- మనందరి పంతం




సోమల:పలనాడు జ్యోతి: ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా సోమల మండలంలోని కందూరు సోమల పెద్ద ఉప్పరపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు ర్యాలీలు నిర్వహించి క్షయ వ్యాధి అంతం మనందరి పంతం అంటూ నినాదాలు చేశారు. రెండు వారాలపాటు రాత్రిపూట జ్వరం తగ్గని దగ్గు గళ్ళ బరువు తగ్గడం నిద్రలేమి లాంటి వ్యాధి సూచనలు కనిపిస్తే వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి గళ్ళ పరీక్షలు చేయించుకుని క్షయ వ్యాధిగా నిర్ధారణ అయితే ప్రభుత్వం ఉచితంగా అందించే క్షయ వ్యాధి నివారణ మందులు మాత్రలను తీసుకొని వ్యాధి నివారణ చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వైద్యాధికారులు విజయలక్ష్మి, నీలిమ, జయసింహ, ప్రదీప్, కుమార్ రెడ్డి, బాలాజీ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# గ్యాంగ్ లీడర్ బ్యూటీ అందాల డోస్ పెంచుతోంది



నాని గ్యాంగ్ లీడర్ సినిమా తో పాటు శర్వానంద్ తో శ్రీకారం సినిమాలో నటించిన ముద్దుగుమ్మ ప్రియాంక అరుల్ మోహన్. రెండు సినిమాల్లో కూడా చాలా పద్ధతైన పక్కింటి అమ్మాయి పాత్రలో కనిపించి మెప్పించిన ఈ అమ్మడు తమిళంలో వరుసగా ఆఫర్లు దక్కించుకుంటుంది. శివ కార్తికేయన్ తో డాక్టర్ మరియు డాన్ సినిమాల్లో నటించి సక్సెస్ లు దక్కించుకుంది. సినిమాల ఎంపిక విషయంలో ఈ అమ్మడు ఆచితూచి వ్యవహరిస్తుంది. హీరోయిన్ గా ఈ అమ్మడు చేస్తున్న సినిమాలు తక్కువే అయినా కూడా వచ్చిన గుర్తింపు మాత్రం ఎక్కువే. ఈమె స్కిన్ షో విషయంలో కూడా పెద్దగా ఆసక్తి చూపించిన దాఖలాలు ఇప్పటి వరకు లేదు. కాని తాజా పరిణామాలు చూస్తుంటే ఈ గ్యాంగ్ లీడర్ బ్యూటీ అందాల డోస్ పెంచుతున్నట్లు గా అనిపిస్తుంది. ఆమద్య నడుము అందాన్ని ఎక్స్ పోజ్ చేస్తూ షేర్ చేసిన ఫోటోలు వైరల్ అయ్యాయి. హీరోయిన్ గా ఈ అమ్మడు గ్లామర్ పాత్రలు చేసేందుకు సిద్ధం అన్నట్టుగా ఆ ఫోటోలతో చెప్పకనే చెప్పింది. హీరోయిన్ గా ఇక ముందు చేయబోతున్న సినిమాల్లో ఒక మోస్తరు వరుకు అందాల ఆరబోత కు ఎలాంటి ఇబ్బంది లేదు అన్నట్లుగా మరోసారి ఈ అమ్మడు తాజా ఫోటో షూట్ తో తేల్చి చెప్పింది. ప్రియాంక తాజాగా షేర్ చేసిన ఫోటోల్లో షర్ట్ బటన్స్ పూర్తిగా తీసేసి నడుము అందాన్ని చూపిస్తూ మతులు పోగొడుతోంది. సాదారణంగా ముద్దుగుమ్మలు స్కిన్ షో చేయకుండా అప్పుడప్పుడు ఇలా నడుము కనిపించి కనిపించకుండా ఎక్స్ పోజ్ చేసినా కూడా హాట్ టాపిక్ అవుతుంది. ఇప్పుడ ప్రియాంక మోహన్ విషయంలో అదే జరుగుతుంది. ఈమె చిన్న ఎక్స్ పోజింగ్ కే అందాల డోస్ పెంచుతున్న ప్రియాంక అన్నట్లుగా కామెంట్స్ వస్తున్నాయి. కొందరు మాత్రం ప్రియాంక హాట్ గా కంటే కూడా క్యూట్ గానే ఎక్కువ అందంగా ఉంటుంది. అందుకే ముందు ముందు ఈ అమ్మడు హాట్ అందాలను షేర్ చేయవద్దంటూ విజ్ఞప్తి చేస్తున్నారు. మరి ఈ అమ్మడి ముందు ముందు అడుగులు ఎలా ఉంటాయో చూడాలి.

# కృతికి ఆరంభమే పాన్ ఇండియా ఆఫర్




కెరీర్ ప్రారంభించిన తక్కువ సమయంలోనే అసాధారణ స్టార్ డమ్ ని అందుకున్న తారలు కొందరున్నారు. ఇటీవలి కాలంలో కన్నడ బ్యూటీ రష్మిక మందన ఈ కేటగిరీకి చెందుతుంది. ఆ తర్వాత మరో పేరు తెలుగు సినీసర్కిల్స్ లో ప్రముఖంగా వినిపిస్తోంది. ఉప్పెన బ్యూటీ కృతి శెట్టి మోస్ట్ లక్కీయెస్ట్ గాళ్! అంటూ ప్రశంసలు అందుకుంటోంది. ఈ బ్యూటీ ఉప్పెన తర్వాత వరుసగా పలు క్రేజీ చిత్రాలకు సంతకాలు చేసింది. ఇందులో వారియర్ లాంటి పాన్ ఇండియా సినిమా తనకే దక్కడం లక్కీ అని చెప్పాలి. ఇటీవల విడుదలైన ట్రైలర్ లో కృతి లుక్ ఎంతో క్యూట్ గా ఆకట్టుకుంది. నిజానికి కొందరికి టైమ్ అలా కలిసొచ్చేస్తుంది. కెరీర్ ఆరంభమే లింగుస్వామి లాంటి ప్రతిభావంతుడి నిర్దేశనంలో కృతి పాన్ ఇండియా నాయికగా పరిచయమైపోతోంది. ఎనర్జిటిక్ యాక్టర్ రామ్ పోతినేని సరసన కృతి శెట్టి కనిపించనుంది. లింగుసామి దర్శకత్వం వహించిన ఈ చిత్రం గురువారం విడుదల కానుంది. సెన్సార్ సహా అన్ని కార్యక్రమాలు పూర్తయ్యాయి. యుఏ సర్టిఫికేట్ ను పొందినట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ సినిమా 155 నిమిషాల నిడివితో ఉంటుందని.. ఇది మంచి రన్ టైమ్ అని కూడా చిత్రబృందం ధృవీకరించారు. శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్ నిర్మించిన ఈ ద్విభాషా చిత్రంలో ఆది పినిశెట్టి- అక్షర గౌడ- నదియా తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ చిత్రానికి దేవి శ్రీ ప్రసాద్ సౌండ్ ట్రాక్ లు అందించారు.

# ఆ మూడు రోజులు మధురమైనవి అంటున్న మిల్కీ బ్యూటీ!



పాల నురగ చాయతో మెరిసిపోయే మిల్కీ బ్యూటీ తమన్నా సినిమా రంగంలోకి ప్రవేశించి దాదాపు 15 ఏళ్లు దాటిపోయింది. మంచు మోహన్ బాబు కుమారుడు మంచు మనోజ్ హీరోగా శ్రీ చిత్రంలో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన ఈ అందాల భామ ఆ తర్వాత టాలీవుడ్ లో స్టార్ హీరోలందరితో నటించింది. ఇక మెగా హీరోలందరితో నటించిన రికార్డు తమన్నా పేరు మీదే ఉంది. మెగాస్టార్ చిరంజీవి (సైరా) పవన్ కల్యాణ్ (కెమెరామెన్ గంగతో రాంబాబు) వరుణ్ తేజ్ (ఎఫ్ 3) రామ్ చరణ్ (రచ్చ) అల్లు అర్జున్ (బద్రీనాథ్) ఇలా మెగా హీరోలతో ఆడిపాడింది.. ఈ భామ. వీరు మాత్రమే కాకుండా టాలీవుడ్ స్టార్ హీరోలందరితోనూ తమన్నా నటించింది. కాగా తమన్నా ఓవైపు సినిమాలు వెబ్ సిరీసుల్లో మరోవైపు ఐటెమ్ సాంగులకు కూడా ఓకే అంటోంది. దాదాపు ఆమె కెరీర్ ఎండింగ్ కు చేరుకుంది. ఈ నేపథ్యంలో దీపముండగానే ఇళ్లు చక్కబెట్టుకోవాలనే రీతిలో వచ్చిన ప్రతి ఆఫర్ కు సై అంటోంది. అలాగే మరోవైపు ఈ భామకు ఆధ్యాత్మిక చింతన కూడా ఎక్కువే. ఇటీవల కాలంలో గుళ్లూ గోపురాలు శక్తి పీఠాలు అంటూ సందర్శనలు చేస్తోంది. తన తోటి హీరోయిన్లు.. సమంత నయనతారలు ఈ దేవాలయాల సందర్శనలో మిల్కీ బ్యూటీకి ఆదర్శంగా నిలుస్తున్నారు. ఇంతవరకు పెళ్లి ఊసెత్తని తమన్నాషూటింగ్ విరామ సమయంలో ఆలయాలకు వెళ్లి దైవదర్శనం చేసుకుంటోంది. అంతేకాదు ఇటీవల హిమాలయ ప్రాంతాలను కూడా చుట్టివచ్చింది.




# సౌందర్యలో ఎన్నటికీ తరగని నిధులు అవే



రాంచీ డైరీస్- రక్తాంచల్ వెబ్ సిరీస్ లతో పాపులరైన బ్యూటీ సౌందర్య శర్మ. దిల్లీ టు గల్లీ ఈ భామకు భారీ ఫాలోయింగ్ పెరిగింది అంటే ఆ రెండు సిరీస్ లు కారణం. నటిగా మరో లెవల్ చూపించిన ఈ బ్యూటీ నిజానికి యాక్టర్ కాబోయి డాక్టర్ అయిన తన మామ్ ఇచ్చిన స్ఫూర్తితో సినీరంగంలో అడుగుపెట్టింది. ఇక ఇటీవలి కాలంలో బాలీవుడ్ లో బిగ్ రేంజ్ చూపించేందుకు తనవంతు ప్రయత్నాలు చేస్తూనే ఉంది. పంతం పట్టుదలతో ఎంత దూరం అయినా వెళ్లేందుకు సౌందర్య శర్మ వెనకాడదు. పోటీ ప్రపంచంలో తనని తాను ఆవిష్కరించుకునేందుకు వైవిధ్యమైన ప్లాన్ తో దూసుకెళుతోంది. అనుపమ్ ఖేర్ నిర్మించిన రాంచీ డైరీస్ తో తెరకు పరిచయమైన సౌందర్య శర్మ నటిగా తన పాత్రను పోషించిన విధానం అందరినీ ఆకట్టుకుంది. ఆ తర్వాత రక్తాంచల్ రెండు భాగాల్లో నటించింది.

Printed, Published and Owned by Ramisetty srinivasarao, Rajupalem po and MD Guntur district,phone 8555001028,printed at Sri Kanaka Bhargav Off-Set Printters, Main Road, Anjaneya Colony, Reddypalem, Guntur-522009 {A.P)